
ఆంధ్రజ్యోతి
ANDHRAJYOTHY
5
కృష్ణా జిల్లా వార్తలు
శుక్రవారం 15 నవంబరు 2024





గుడివాడ మున్సిపల్ కార్యాలయం

ఇంటి పన్నులు, ట్రేడ్ లైసెన్సులు, పారిశుధ్య కార్మికుల మస్తర్లు ఇలా అనేక అంశాలకు సంబంధించిన వ్యవహారాల్లో మున్సిపల్ అధికారులు, సచివాలయ ఉద్యోగుల మధ్య కోల్డ్‌వార్ నడుస్తోంది. సచివాలయాల నుంచి వచ్చిన దరఖాస్తుల్లోని సమాచారం మార్చేసి, వేరే డాక్యుమెంట్లు అప్‌లోడ్ చేస్తూ మున్సిపల్ అధికారులు అవినీతికి పాల్పడుతున్నారని ఆరోపణలు వస్తున్నాయి. ఈ అక్రమాలు బయటపడినప్పుడు ఈ దరఖాస్తు ఎవరి లాగిన్ నుంచి వచ్చిందని ఆరాతీస్తే ఏ సంబంధంలేని తాము ఇరుక్కుంటామని సచివాలయ ఉద్యోగులు భయపడుతున్నారు. ఈ విషయాలపై ప్రశ్నిస్తే తమను మున్సిపల్ ఉద్యోగులు వివిధ రకాలుగా వేధిస్తున్నారని వాపోతున్నారు. ఈ ఇబ్బందులు తాళలేక ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేసేందుకు సిద్ధమవుతున్నారు.

గుడివాడ మున్సిపాల్టీలో కోల్డ్‌వార్

మున్సిపల్, సచివాలయ ఉద్యోగుల మధ్య వివాదం

సచివాలయాల నుంచి వచ్చిన దరఖాస్తుల్లో ఇష్టారాజ్యంగా మార్పులు

సమాచారం తొలగింపు, కొత్త సమాచారం యాడింగ్‌తో అక్రమాలు

- ఈ అవినీతి తమకు చుట్టుకుంటుందని సచివాలయ ఉద్యోగుల ఆందోళన
- ఇదేంటని ప్రశ్నిస్తే వేధింపులు.. బెదిరింపులకు దిగుతున్న మున్సిపల్ ఉద్యోగులు
- ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేసేందుకు సిద్ధమవుతున్న సచివాలయ ఉద్యోగులు

ఆంధ్రజ్యోతి - గుడివాడ : గుడివాడ మున్సిపాల్టీలో ఏ పని చేయాలన్న తొలుత సచివాలయం నుంచే దరఖాస్తు పెట్టాలి. పూర్తిస్థాయిలో దరఖాస్తుదారుడిచ్చిన సమాచారం, దస్తావేజులను సచివాలయ సిబ్బంది పరిశీలించి సంబంధిత యాప్‌లో లాగిన్ అయ్యి దరఖాస్తుతో పాటు డాక్యుమెంట్లను అప్‌లోడ్ చేస్తున్నారు. సచివాలయం సిబ్బంది లాగిన్‌లో వచ్చిన దరఖాస్తులను పరిశీలించాల్సిన మున్సిపల్ ఉద్యోగులు కొందరు తమ ఇష్టానుసారంగా ఆ దరఖాస్తులోని కొంతమేర సమాచారాన్ని తీసివేసి, తమకు అనుకూలమైన సమాచారాన్ని అప్‌డేట్ చేస్తూ అక్రమాలకు పాల్పడుతున్నారు. ఇటీవల నాగవరప్పాడు కల్వర్టు వద్ద ఓ వ్యక్తికి సంబంధించిన స్థలం దరఖాస్తులోని సమాచారం మార్చేసి తక్కువ స్థలంగా చూపి ఖాళీ స్థలం పన్ను వేసి మున్సిపాల్టీకి ఆర్థిక నష్టం కలిగించారు. రాజేంద్రనగర్ కొత్త బైపాస్ రోడ్డులో పాత వాల్యూషన్ సర్టిఫికెట్ చూపి ఆస్తి పన్ను పేరు మార్పు(మ్యుటేషన్)చేశారు. ఈ రెండు వ్యవహారాల్లోనూ మున్సిపల్ ఉద్యోగులు అవినీతికి పాల్పడినట్లు ఆరోపణలు ఉన్నాయి. ట్రేడ్ లైసెన్సుల నగదు కూడా అనధికారికంగా వసూలు చేసి జేబులో వేసుకుంటున్నట్లు శానిటేషన్ విభాగంపై కూడా విమర్శలు వస్తున్నాయి. అయితే తమకు తెలియకుండా తమ లాగిన్‌లో జరుగుతున్న ఈ అవకతవకలకు తమను బాధ్యులని చేస్తారని సచివాలయ ఉద్యోగులు భయ పడుతున్నారు. ఈ విషయాన్ని మున్సిపల్ ఉన్నతాధికారి దృష్టికి కూడా తీసుకువెళ్లారు. కీలక డాక్యుమెంట్‌లను తొలగిస్తూ ఇష్టానుసారంగా రికార్డులను తారుమారు చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ అవినీతి వ్యవహారాల్లో తమను బలి పశువును చేస్తారని వాపోతున్నారు.

శానిటరీ విభాగంపై ఫిర్యాదు చేసినా చర్యలు శూన్యం

"శానిటరీ విభాగంలో కార్మికుల మస్తర్ విషయంలో గోల్‌మాల్ జరుగుతుంది. పని చేయకున్నా బలవంతంగా మస్తర్‌లు వేస్తున్నారు. బాధ్యతగా ఉండాల్సిన శానిటరీ ఇన్స్‌పెక్టర్లు, మేస్త్రీలు పని ప్రదేశంలో ఉండటం లేదు. నెలవారీ బిల్లుల చెల్లింపు విషయంలోనూ అవినీతి జరుగుతుంది. ఇవన్నీ తమ సచివాలయం పరిధిలో చోటు చేసుకుంటున్నాయి. వీటికి తాము ఎటువంటి బాధ్యత వహించబోం" అంటూ శానిటేషన్ అండ్ ఎన్విరాన్‌మెంట్ సెక్రటరీలు అక్టోబర్ 25వ తేదీన మున్సిపల్ కమిషనర్‌కు వినతిపత్రం అందజేశారు. దీనిపై ఇప్పటి వరకు ఎటువంటి చర్యలు తీసుకున్న దాఖలాలు లేవు.

ప్రశ్నిస్తే వేధింపులే..

తమకు సంబంధం లేకుండా జరుగుతున్న అవకతవకలపై సచివాలయ ఉద్యోగులు ప్రశ్నిస్తే టార్గెట్ చేసి మరీ వివిధ రకాలుగా వేధిస్తున్నారు. ముఖ్యంగా ఇంక్రిమెంట్‌లు వేయడంలో జాప్యం, పక్క ఊరి నుంచి వచ్చేవారికి ఐదు నిమిషాలు ఆలస్యమైతే శెలవుగా నమోదు, మహిళ ఉద్యోగుల పట్ల అమానుషంగా ప్రవర్తిస్తూ వేళగానీ వేళ పనులను అప్పగిస్తూ కార్యాలయం చుట్టూ తిప్పుతున్నారని తెలిసింది. ఆరు నెలలుగా తిరుగుతున్నా సర్వీస్ రిజిస్టర్‌లను అప్‌డేట్ చేయడం లేదని సచివాలయ ఉద్యోగులు వాపోతున్నారు.

అదే బాటలో అడ్మిన్ సెక్రటరీలు..

రెవెన్యూ విభాగంలోని కొందరు ఉద్యోగులు తమ లాగిన్ ద్వారా వచ్చిన దరఖాస్తుల్లో భారీ స్థాయిలో మార్పులు చేర్పులు చేస్తున్నారని అడ్మిన్ సెక్రటరీలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఇదే రీతిలో కొనసాగితే తాము కూడా అవినీతి ఊబిలో కూరుకుపోతామని భావించి శానిటరీ సెక్రటరీల బాటలోనే ముందుకు వెళ్లనున్నారు. రహస్యంగా సమావేశాన్ని ఏర్పాటు చేసుకుని భవిష్యత్ కార్యాచరణపై దృష్టి పెట్టినట్లు సమాచారం. విడివిడిగా సమస్యను తెలిపితే వ్యక్తిగతంగా టార్గెట్ చేస్తారని, అందుకే సమస్యను నేరుగా డీఎంఏ దృష్టికి తీసుకువెళ్లేందుకు సచివాలయ ఉద్యోగులు సిద్ధమవుతున్నట్లు సమాచారం.

వలసవాదుల్లా చూస్తున్నారు..

తాము కష్టపడి చదువుకుని రాష్ట్ర ప్రభుత్వం నిర్వహించిన పోటీ పరీక్షల్లో ఉత్తీర్ణులై ఉద్యోగాల్లోకి వచ్చామని.. కానీ కారుణ్య నియామకాలతో ఉద్యోగాల్లో చేరిన కొందరు మున్సిపల్ ఉద్యోగులు తమను వలసవాదులుగా చూస్తున్నారని సచివాలయ ఉద్యోగులు ఆరోపిస్తున్నారు. లంచాలకు అలవాటుపడి, కొందరు సచివాలయ ఉద్యోగుల బలహీనతలను అడ్డుపెట్టుకుని తమ లాగిన్ ద్వారా దరఖాస్తుల్లో ఇష్టానుసారంగా మార్పులు, చేర్పులు చేసుకుంటూ బెదిరింపులకు పాల్పడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. సహకరిస్తే ఒక రకంగా, సహకరించకుంటే మరో రకంగా చూస్తున్నారని విమర్శిస్తున్నారు. మున్సిపాల్టీలో బయట పడుతున్న, జరుగుతున్న అవకతవకలకు తాము బాధ్యులం కాదని సచివాలయ ఉద్యోగులు స్పష్టం చేస్తున్నారు.



మానవత్వం గోరా అభిమతం

నాస్తికత్వ ఉద్యమ నేతగా ముద్ర

- కృష్ణాజిల్లా నుంచి నాస్తికత్వ ఉద్యమానికి శ్రీకారం
- ప్రపంచవ్యాప్తంగా నాస్తిక ఉద్యమ సభలు

నేడు గోరా జయంతి

సమాజంలో అసమానతలు, కుల, మత భేదాలు చెరిగిపోవాలని యవ్వనంలోనే కంకణం కట్టుకున్నారు. ప్రజలకు విశ్వాసం మూఢనమ్మకాలపై కాదు శాస్త్ర, సాంకేతిక పరిజ్ఞానంపై ఉండాలని నమ్మారు. ఇందుకోసం ఎన్నో ఆటుపోట్లను ఎదుర్కొన్నారు. పనిచేసే చోట వ్యతిరేకతను మూటగట్టుకున్నారు. చివరికి ఉద్యోగాన్ని సైతం వదిలేసి సమాజంలో ఉన్న మార్పు కోసం ముందడుగు వేశారు. ఆయనే హేతువాద ఉద్యమ నిర్మాత గోరా. ఆయన జయంతి సందర్భంగా ప్రత్యేక కథనం.

8లో



ఇంద్రకీలాద్రిపై కనకదుర్గమ్మను సినీ నటుడు సాయిధరమ్ తేజ్ గురువారం దర్శించుకున్నారు. ఆయనకు ఆలయ ఈవో రామారావు సాదర స్వాగతం పలికారు. దర్శనానంతరం అమ్మవారి చిత్రపటం, లడ్డూ ప్రసాదం అందజేశారు.

కార్తీక స్నానాలకు పటిష్ట ఏర్పాట్లు

- నేడు మంగినపూడి బీచ్‌లో సముద్ర స్నానాలు

6లో

మచిలీపట్నం కోన పాతేరు వంతెన వద్ద కొంతమేర బాగున్న రోడ్డును ఇలా తవ్వేశారు



తవ్వేసి వదిలేశారు..

మచిలీపట్నం- కోన రహదారి అభివృద్ధి ఒక అడుగు ముందుకు మూడు అడుగులు వెనక్కి అన్న చందంగా తయారైంది. వైసీపీ ప్రభుత్వంలో ఈ రోడ్డుకు కనీస మరమ్మతులు చేయకపోవడంతో మచిలీపట్నం నుంచి కోన గ్రామం మీదుగా పల్లెతుమ్మలపాలెం వరకు 17కిలో మీటర్ల మేర పెద్ద గోతులు ఏర్పడి ప్రయాణం నరకప్రాయంగా మారింది. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక మరమ్మతులకు రూ. కోటి మంజూరు చేసింది. పనులు చేపట్టిన కాంట్రాక్టర్ గోతులున్న చోట వదిలేసి బాగున్న చోట రోడ్డును తవ్వి వదిలేశాడు. దీంతో రాకపోకలు సాగించడానికి ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు.

మచిలీపట్నం-కోన రోడ్డులో కాంట్రాక్టర్ నిర్వాకం

- ఈ రహదారి మరమ్మతులకు రూ.కోటి మంజూరు
- పది రోజుల కిందట పనులు ప్రారంభం
- గోతులున్న చోట వదిలేసి బాగున్న రోడ్డు తవ్వడంపై విమర్శలు
- కొద్దిపాటి వర్షానికే గోతులమయంగా రహదారి
- పూర్తిస్థాయిలో రోడ్డు అభివృద్ధి ఎప్పటికో?

ఆంధ్రజ్యోతి-మచిలీపట్నం : కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక మచిలీపట్నం-కోన రహదారిలో మరమ్మతులు చేసేందుకు కోటి రూపాయలు కేటాయించారు. గోతులమయంగా ఉన్న రోడ్డును చదును చేసే పనుల్లో భాగంగా కొంతమేర రహదారిని తవ్వారు. విచిత్రమేమిటంటే గోతులు ఉన్న ప్రాంతంలో రోడ్డును అలాగే వదిలేసి, కొంతమేర సక్రమంగా ఉన్న ప్రాంతంలో రహదారిని తవ్వి రోడ్డుపై ఉన్న తారును తొలగించారు. కృష్ణా యూనివర్సిటీ సమీపం నుంచి ఆటోమెటిక్ కల్వర్టు వరకు రహదారి గోతులమయంగా ఉంది. ఈ ప్రాంతంలో రహదారిపై ఉన్న గోతులను సరిచేయకుండా అలానే ఉంచేశారు. ఆటోమెటిక్ కల్వర్టు సమీపం నుంచి పాతేరు వంతెన వరకు సక్రమంగా ఉన్న రహదారిని తవ్వి రోడ్డుపై ఉన్న తారును రోడ్డుకు ఇరువైపులా పడవేశారు. ఈ రహదారి వెంబడి కోన, పాతేరు, పోలాటితిప్ప. పల్లెతుమ్మలపాలెం, గణపతినగర్ ప్రజలు నిత్యం ప్రయాణిస్తుంటారు. ఈ గ్రామాల ప్రజలు మచిలీపట్నం వచ్చేందుకు ఇదొక్కటేమార్గం. దీంతో పాటు ఈ గ్రామాల పరిధిలోని వేలాది ఎకరాల చేపలు, రొయ్యల చెరువుల నుంచి చేపలు ఎగుమతులు, చేపలమేతను తీసుకువచ్చే లారీలు, పల్లెతుమ్మలపాలెంలోని భారత్ సాల్ట్ ఫ్యాక్టరీ నుంచి ఉప్పు రవాణా కూడా ఈ రహదారి వెంబడే జరగాలి. మంగళవారం కురిసిన వర్షానికి ఈ రహదారిపై ఉన్న గోతులలో నీరుచేరడంతో ఈ రహదారిపై ప్రయాణం కష్టతరంగా మారింది.

కృష్ణా యూనివర్సిటీ వరకు నాలుగులేన్లుగా అభివృద్ధి చేసేనా!

మచిలీపట్నం-కోన రహదారి వెంబడే కృష్ణా యూనివర్సిటీ ఉంది. ఈ రహదారి వెంబడి ఉన్న మంగలేరు వంతెన నుంచి కృష్ణా యూనివర్సిటీ వరకు 2,100 మీటర్ల మేర నాలుగు లేన్లుగా అభివృద్ధి చేసేందుకు రూ.10 కోట్లతో అంచనాలు రూపొందించి మూడు సంవత్సరాల కిందట టెండర్లు కూడా పిలిచారు. టెండర్లు పిలిచినా పనులు మాత్రం చేయకుండా నిలిపివేశారు. కృష్ణా యూనివర్సిటీ వరకు రహదారిని నాలుగులేన్లుగా అభివృద్ధి చేయాలంటే రహదారి పక్కనే ఉన్న 11కేవీ విద్యుత్‌లైన్లు, గ్రామాలకు తాగునీటిని సరఫరా చేసేందుకు భూమిలో ఉన్న పైప్‌లైన్‌లను రహదారి అభివృద్ధికి అడ్డులేకుండా పక్కకు మార్చాలి. ఈ పనులు చేస్తేనే రహదారి పనులు ప్రారంభించేందుకు అవకాశం ఉంటుంది. కృష్ణా యూనివర్సిటీలో చదివే వేయిమందికి పైగా విద్యార్థులు, 250 మంది సిబ్బంది, ప్రతిరోజూ ఈ రహదారి నుంచే ప్రయాణం చేయాలి. ఈ రహదారిని నాలుగు లేన్లుగా అభివృద్ధి ఎప్పటికి చేస్తారనే అంశంపై సందిగ్ధత నెలకొంది. మచిలీపట్నం-కోన రహదారి వెంబడి కృష్ణా యూనివర్సిటీ కూడా ఉండటంతో ఈ రహదారికి తాత్కాలిక మరమ్మతులు కాకుండా, శాశ్వత పద్ధతిలో అభివృద్ధి చేయాలని ఆయా గ్రామాల ప్రజలు కోరుతున్నారు.

రొయ్యూరు క్వారీలో దోచుకుంటున్నారు

రొయ్యూరు క్వారీలో ట్రాక్టర్లలోకి ఇసుక ఎత్తుతున్న కార్మికులు



ట్రాక్టర్ ఇసుక రూ.1,200 నుంచి 1,600 వరకు వసూలు

- ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్న కార్మికులు
- పట్టా భూముల్లో తవ్వడంపై రైతుల ఆగ్రహం
- ట్రాక్టర్లు రాకుండా నాలుగు చోట్ల గండ్లు

రొయ్యూరు ఇసుక క్వారీలో కార్మికులు రెచ్చిపోతున్నారు. ఇష్టానుసారంగా ధరలు నిర్ణయించి ట్రాక్టర్ డ్రైవర్ల నుంచి దోచుకుంటున్నారు. ఒక ట్రాక్టర్‌కు రూ.500 మాత్రమే వసూలు చేయాలని అధికారులు స్పష్టంగా చెబుతున్నా కార్మికులు మాత్రం రూ.1200 నుంచి రూ.1600 వరకు వసూళ్లకు పాల్పడుతున్నారు. బాట లేకపోవడంతో ట్రాక్టర్లు దిగబడిపోతున్నాయి. వీటిని బయటకు లాగడానికి మరో రూ.300 వసూలు చేస్తున్నారు. దీంతో ఒక ట్రాక్టర్ బయటకు వెళ్లడానికి భారీగా నగదు చెల్లించాల్సిన పరిస్థితి ఏర్పడింది. ఇటువంటి పరిస్థితుల్లో ప్రభుత్వ ఉచిత ఇసుక కాస్త వినియోగదారుడికి భారంగా మారుతోంది.

తోట్లవల్లూరు, నవంబరు 14 (ఆంధ్రజ్యోతి) : తోట్ల వల్లూరు మండలం రొయ్యూరు ఉచిత ఇసుక క్వారీలో గురువారం ఒక ట్రాక్టర్‌లో ఇసుక నింపేందుకు కార్మికులు రూ.1,500 వసూలు చేశారు. కొందరు రూ.1,200, మరి కొందరు రూ.1,400, ఇంకొందరు రూ.1,600 ఇలా ఎవరి ఇష్టం వచ్చినట్టు వారు చెప్పిన రేటును పెంచేసి డ్రైవర్ల నుంచి వసూలు చేశారు. ఇంత భారీగా డబ్బులు వసూలు చేసినప్పటికి ట్రాక్టర్లు ఇసు కలో దిగబడకుండా బాటను మాత్రం ఎవ్వరు నిర్మించటం లేదు. దీంతో ఇసుక లోడింగ్ చేసిన ప్రతి ట్రాక్టరు దిగబడిపోతోంది. దిగబడిన ట్రాక్టర్ నుంచి రూ.300 వసూలు చేసి మరో ఇంజన్ కట్టి ఒడ్డుకు చేర్చటం మొదలు పెట్టారు. క్వారీ వద్ద ఏం జరుగుతోంది అని పట్టించుకునే నాథుడు లేకపోవటంతో కార్మికుల బరితెగింపునకు కారణమవుతోందని విమర్శలు వస్తున్నాయి. ఈ అధిక రేటు వసూలు వల్ల ఇసుక వినియోగదారునిపై విపరీతమైన భారం పడి ప్రభుత్వం ఆశించిన లక్ష్యం దెబ్బతింటోంది. ఒక ట్రాక్టర్‌కి రూ.500 మాత్రమే వసూలు చేయమని క్వారీలు ఉన్న గ్రామాల్లో కార్మికులకు స్పష్టంగా తెలియజేశామని తహసీల్దార్ ఎం.కుసుమకుమారి చెబుతున్నప్పటికీ మరోవైపు రెండింతలు ఎక్కువ రేటుని వసూలు చేయటం కార్మికుల వెనుక బలమైన వ్యక్తులు ఉన్నారని ఆరోపణలు వినిపిస్తున్నాయి. భద్రిరాజుపాలెం, చాగంటిపాడు క్వారీల్లో కూడా రూ.1,000 నుంచి రూ.1,200 వరకు వసూలు చేస్తున్నారు.

రూ.1,500 చెల్లించాను




కైకలూరు నుంచి తెల్లవారుజామున 3.30 గంటలకు రొయ్యూరు క్వారీకి వచ్చా. మధ్యాహ్నం మూడు గంటలకు ఇసుక పోశారు. తన వద్ద కార్మికులు రూ.1,500 వసూలు చేశారు. కనీసం భోజనానికి కూడా జేబులో డబ్బుల్లేవు. క్వారీలో రకరాకల రేట్లు వసూలు చేస్తున్నారు. చాలా ఇబ్బంది పడాల్సి వచ్చింది.

- షేక్ మస్తాన్, ట్రాక్టర్ డ్రైవర్, కైకలూరు

పట్టా భూముల్లో తవ్వొద్దని చెప్పాం

పట్టా భూముల్లో ఇసుక వివాదం రెండు రోజుల క్రితమే నా వద్దకు వచ్చింది. రైతులకు చెందిన పట్టా భూముల్లో ఇసుక తీయవద్దని కార్మికులకు సూచించాం. రెవెన్యూ సిబ్బందికి కూడా ఆదేశాలిచ్చాం. ట్రాక్టర్ నుంచి ఎక్కువ వసూలు చేస్తుంటే క్వారీని నిలిపివేస్తాం.

- ఎం.కుసుమకుమారి, తహసీల్దార్



పట్టాభూముల్లోకి ట్రాక్టర్లు రాకుండా తవ్విన గాడి

గండ్లు తవ్విన రైతులు

రొయ్యూరు క్వారీలో గురువారం ఉదయం ఇసుక తవ్వకాలపై కార్మికులకు, వల్లూరుపాలెం రైతులకు మధ్య వివాదం చోటు చేసుకుని ఉద్రిక్త పరిస్థితులు ఏర్పడ్డాయి. తమ పట్టా భూముల్లోని ఇసుకను ఎందుకు తీసున్నారని రైతులు ప్రశ్నించగా మేము ప్రభుత్వ భూముల్లోనే తీస్తున్నామని వాదించారు. దాంతో రైతులు ఎక్సకవేటర్‌తో మూడు చోట్ల క్వారీలోకి ప్రవేశించే దారులపై గండ్లు తవ్వించారు. వల్లూరుపాలెంకు చెందిన రైతు చెన్నపాటి పూర్ణచంద్రరావు 'ఆంధ్రజ్యోతి'తో మాట్లాడుతూ కార్మికుల హక్కుని తాము కాదనటం లేదని, తమ పొలాలు విరిగిపోయి ఏర్పడిన ఇసుకను కూడా తీస్తామంటే తాము నష్టపోతామన్నారు. అధికారులు పట్టా భూములు, ప్రభుత్వ క్వారీకి హద్దులు నిర్ణయిస్తే ఈ వివాదం ఉండదని చెప్పారు.

రోడ్డుపైకి చొచ్చుకొచ్చిన సముద్రం

అప్రమత్తమైన కలెక్టర్, జేసీ

మచిలీపట్నం, నవంబరు14(ఆంధ్రజ్యోతి) : కార్తీక పౌర్ణమి సందర్భంగా మంగినపూడి బీచ్‌లో ఏర్పాట్లు పూర్తి చేసి, అంతా సిద్ధం అనుకుంటున్న వేళ ఒక్కసారిగా గురువారం రాత్రి సముద్రం ముందుకొచ్చింది. సముద్రపు పోటు కారణంగా అలల ఉధృతి అధికమై నీరు బీచ్ సమీపంలోని రోడ్డుపైకి చొచ్చుకొచ్చాయి. దీంతో అధికారులు అప్రమత్తమయ్యారు. కలెక్టర్ బాలాజీ, జేసీ గీతాంజలిశర్మ మంగినపూడి బీచ్ వద్దకు చేరుకుని పరిస్థితిని సమీక్షించారు. సముద్రపు పోటు తగ్గేవరకు నీరు అలానే రోడ్డుపైకి వస్తుందని, ప్రమాదమేమి ఉండదని స్థానిక మత్స్యకారులు చెప్పడంతో అధికారులు కొంత ఊపిరి పీల్చుకున్నారు. పౌర్ణమి సందర్భంగా శుక్రవారం బీచ్ వద్ద పుణ్యస్నానాలు ఆచరించేందుకు వచ్చే భక్తులు ఎలాంటి ఇబ్బందులు పడకుండా అప్రమత్తంగా ఉండాలని కలెక్టర్ సూచించారు.



మంగినపూడి బీచ్ వద్ద పరిస్థితిని సమీక్షిస్తున్న కలెక్టర్ బాలాజీ, జేసీ గీతాంజలి శర్మ



మంగినపూడి బీచ్ సమీపంలోని రోడ్డుపైకి చొచ్చుకొచ్చిన సముద్రపు నీరు



ఆర్ట్ ఆఫ్ లివింగ్ వ్యవస్థాపకుడు రవిశంకర్ గురూజీకి అమ్మవారి చిత్రపటం అందజేస్తున్న ఈవో రామారావు, అర్చకులు

నేడు దుర్గగుడిలో కోటి దీపోత్సవం

వన్‌టౌన్, నవంబరు 14 (ఆంధ్రజ్యోతి) : పవిత్ర కార్తీకమాసంలో అత్యంత పర్వదినం పౌర్ణమి సందర్భంగా శుక్రవారం దుర్గామల్లేశ్వర దేవస్థానంలో సాయంత్రం ప్రదోష వేళ కోటి దీప మహోత్సవాన్ని అత్యంత వైభవంగా నిర్వహిస్తున్నట్టు ఈవో కేఎస్ రామారావు గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. పవిత్రమైన కార్తీక మాసంలో శివ సన్నిధిలో ఒక దీపాన్ని వెలిగించటం వల్ల ఎంతో పుణ్యం వస్తుందని పురాణాలు చెబుతున్నాయి. దుర్గామల్లేశ్వర దేవస్థానంలో కోటిదీపాలను వెలిగించే కార్యక్రమానికి ఏర్పాట్లను చేసినట్టు ఆలయ అధికారులు పేర్కొన్నారు. దుర్గమ్మ ప్రధాన ఆలయం, మల్లేశ్వరాలయం, మహామండపం, శివకామసుందరీ, నటరాజస్వామి ఆలయం, సుబ్రహ్మణ్యేశ్వర స్వామి ఆలయం, లక్ష్మీగణపతి మందిరం దీపాల వెలుగు జిలుగులలో శివుడి సుందర రూపాన్ని చూసి తరించాలని భక్తులకు విజ్ఞప్తి చేశారు.

మల్లేశ్వరాలయంలో జ్వాలా తోరణం

మల్లేశ్వరాలయంలో శుక్రవారం సాయంత్రం సంధ్యా సమయంలో జ్వాలా తోరణ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్టు ఈవో తెలిపారు. పౌర్ణమి రోజున జ్వాలా తోరణ కార్యక్రమాన్ని ప్రతి శివాలయంలో నిర్వహిస్తారు. శివాలయాల్లో జ్వాలా తోరణం వెలిగించటం సంప్రదాయంగా వేల సంవత్సరాల నుంచి కొనసాగుతోంది. స్వయంభువు అయిన దుర్గగుడిలోని మల్లేశ్వరుడి సన్నిధిలో జ్వాలా తోరణ కార్యక్రమం ఎంతో విశిష్టతతో కూడుకున్నదని చెప్పవచ్చు. జ్వాలా తోరణాన్ని దాటటం వల్ల సకల పాపాలు పోతాయని పురాణాలు చెబుతున్నాయి. జ్వాల తోరణ దర్శనంతో పునర్జన్మ ఉండదని కూడా నమ్ముతారు. అందుకే భక్తులు జ్వాలా తోరణ కార్యక్రమాన్ని తిలకించేందుకు వేచి ఉంటారు. దీనిని యమద్వారం అని కూడా పిలుస్తారు. పార్వతీ పరమేశ్వరులను పల్లకీలో తోరణం కింద మూడుసార్లు అటూ ఇటూ తిప్పుతారు. అదే సమయంలో భక్తులు తోరణం కింద నడవటం చాలా మంచిదని భావిస్తారు. జ్వాలా తోరణం దాటిన వారికి యమలోకంలో మంటల ద్వారం ద్వారా వెళ్లే అవకాశం ఉండదని నమ్మిక.

నేడు గిరి ప్రదక్షిణ..

దుర్గామల్లేశ్వర దేవస్థానంలో పౌర్ణమి రోజున గిరి ప్రదక్షిణ శుక్రవారం ఉదయం 5.55 గంటలకు ఘాట్ రోడ్డులోని టోల్‌గేట్ నుంచి ప్రారంభమవుతుంది. గంగా, పార్వతి మల్లేశ్వరుల ఉత్సవమూర్తులను అలంకరించి మేళతాళాలతో ప్రత్యేక వాహనంపై ఉంచి లఘు పూజ చేస్తారు. అనంతరం గిరి ప్రదక్షిణ మేళతాళాలు, తప్పెట మోతలు, కోలాట ప్రదర్శనలు, భక్తజనుల నామస్మరణలతో సాగుతుంది. కుమ్మరిపాలెం సెంటర్, విద్యాధరపురం, నాలుగు స్తంభాల సెంటర్, సొరంగం సెంటర్, కబేళా రోడ్డు, సీవీఆర్ బ్రిడ్జి, పాలఫ్యాక్టరీ, చిట్టినగర్, కొత్తపేట, బ్రాహ్మణ వీధి గుండా రథం సెంటర్ మీదుగా గిరిప్రదక్షిణ సాగుతుంది. తిరిగి ఘాట్‌రోడ్డు దగ్గర అమ్మవారికి హారతులు, టెంకాయలు సమర్పిస్తారు. అక్కడ నుంచి ఉత్సవ మూర్తులను ప్రధాన ఆలయంలోకి చేర్చుతారు.

దక్షిణామూర్తికి ప్రత్యేక అర్చనలు



మల్లేశ్వరాలయ కుడ్యంలో ఉన్న దక్షిణామూర్తికి గురువారం ప్రత్యేక అర్చనలు నిర్వహించారు. జ్ఞాన సంపదలను ఇచ్చి భక్తులకు మోక్షం కలిగించే దక్షిణామూర్తిని కొలవటం వల్ల భక్తులకు సుఖ సంపదలు సమకూరుతాయని నమ్మిక. దక్షిణామూర్తికి అర్చకులు అభిషేకాది కార్యక్రమాలతో పాటు షోడశ ఉపచారాలను సమర్పించారు. మంత్రపుష్పం, హారతులు ఇచ్చారు.

దుర్గమ్మ సేవలో రవిశంకర్ గురూజీ

ఆర్ట్ ఆఫ్ లివింగ్ వ్యవస్థాపకుడు రవిశంకర్ గురూజీ గురువారం ఇంద్రకీలాద్రిపై కనకదుర్గమ్మను దర్శించుకున్నారు. ఈవో రామారావు, అధికారులు, అర్చకులు ఆయనకు సాదర స్వాగతం పలికారు. అనంతరం వేద ఆశీర్వచనం, శేష వస్త్రం, ప్రసాదం, అమ్మవారి చిత్ర పటం అందజేశారు. ఈ సందర్భంగా దేవస్థానంలో రుద్రపారాయణ చేస్తున్న వేద విద్యార్థులను కలిసి వారితో కొంచెం సేపు రవిశంకర్ ముచ్చటించారు. విద్యార్థులకు ఆశీస్సులు అందచేశారు.

జేసీ-2 పోస్టుల కోసం ఎదురుచూపు

(ఆంధ్రజ్యోతి, విజయవాడ) : రెండు జిల్లాల్లో జాయింట్ కలెక్టర్-2 పోస్టుల కోసం స్పెషల్ డిప్యూటీ కలెక్టర్లు, డీఆర్వోలు ఎదురుచూస్తున్నారు. తొలి, రెండు విడతల్లో ఆర్డీవోలు, డీఆర్వోలుగా పదోన్నతులు దక్కిన వారు జిల్లాకు చెందిన వారు చాలామంది ఉన్నారు. వివిధ కేడర్లలో వీరంతా పనిచేస్తున్నారు. కొంతమంది ఎన్నికల సందర్భంలో బదిలీ అయి దూర ప్రాంతాలలో ఉంటున్నారు. వీరంతా మొదటి, రెండో జాబితాలలో తమకు అవకాశాలు వస్తాయని భావించారు. ప్రభుత్వం ప్రతి జిల్లాకు అదనంగా జేసీ-2 లను నియమిస్తామని గతంలో ప్రకటన చేయటంతో.. చిట్టచివరిగా అయినా తమకు అవకాశం దక్కుతుందేమోనని తమ అదృష్టాన్ని పరీక్షించుకుంటున్నారు. శాసనసభ సమావేశాలు ముగిసిన తర్వాత ప్రభుత్వం ఈ పోస్టులను భర్తీ చేసే అవకాశం ఉన్నట్టు తెలుస్తోంది.



కళాశాల ఆవరణలో మొక్కలు నాటుతున్న డాక్టర్ రవిశంకర్

పవిత్రమైనది వైద్య వృత్తి

- సీఐడీ అడిషనల్ డీజీ రవిశంకర్
- పిన్నమనేనిలో ఘనంగా ఫ్రెషర్స్‌డే

గన్నవరం, నవంబరు 14 (ఆంధ్రజ్యోతి) : వైద్య వృత్తి పవిత్రమైనదని దాని విలువను కాపాడుకుంటే బంగారు భవిష్యత్ ఉంటుందని సీఐడీ అడిషనల్ డైరెక్టర్ జనరల్ ఎ.రవిశంకర్ అన్నారు. ప్రతి ఒక్కరు సమాజం గర్వించే వైద్యులుగా రాణించాలన్నారు. మండలంలోని చిన అవుటపల్లి డాక్టర్ పిన్నమనేని సిద్ధార్థ మెడికల్ కళాశాలలో గురువారం ఫ్రెషర్స్‌డే వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, వైద్యులు కనిపించే దైవంతో సమానమని గుర్తించాలన్నారు. క్రమశిక్షణతో వైద్య విద్యను అభ్యసించి సమాజానికి సేవ చేయాలని సూచించారు. సీనియర్లు జూనియర్లకు ఆదర్శంగా నిలవాలన్నారు. వైద్య విద్యను అభ్యసించే వారంతా ఎంతో అదృష్టవంతులని తెలిపారు. సిద్ధార్థ అకాడమి అధ్యక్షుడు చదలవాడ నాగేశ్వరరావు మాట్లాడుతూ, మంచి మనస్సుతో సేవలందించి డాక్టర్లుగా ఎదగాలన్నారు. తొలుత జ్యోతి ప్రజ్వలన చేసి ఆవరణలో మొక్కలు నాటారు. స్వచ్ఛంద్ర మిషన్ ఛైర్మన్ కొమ్మారెడ్డి పట్టాభి రామ్, డైరెక్టర్ సీవీరావు, ప్రిన్సిపాల్ భీమేశ్వర్, మెడికల్ సూపరింటెండెంట్ డాక్టర్ అనిల్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు. ఫ్రెషర్స్ విద్యార్థులకు వైట్ కోట్‌లు డాక్టర్ రవిశంకర్ అందజేశారు.

డేటా ఫర్ సేల్!



పాన్ నెంబర్, ఈ మెయిల్ ఐడీ, లొకేషన్, వాహనాల హిస్టరీ.. ఇలా ఏ డేటా కావాలన్నా మీతో సంబంధం లేకుండానే కొన్ని ఏజెన్సీలు అమ్మకానికి పెడుతున్నాయి. ఇది మంచికా.. చెడుకా.. అన్న విషయాన్ని పక్కన పెడితే నగరంలోని సర్వీసు సెక్టార్‌లో పనిచేసే సంస్థలకు మాత్రం ఉపయోగపడుతున్నాయి. ఈ డేటాను కొనుగోలు చేయటానికి అనేక సర్వీసు సెక్టార్ ఏజెన్సీలు, సర్వీసు ప్రొవైడర్స్ ఆసక్తి చూపిస్తున్నాయి. తమ రంగాల్లో కస్టమర్లను పట్టుకోవటానికి, మార్కెటింగ్ చేసుకోవటానికి, వృద్ధిని సాధించేందుకు ఈ డేటాను ఉపయోగించుకుంటున్నారు.



- విజయవాడలో సర్వీసు ప్రొవైడర్స్, సర్వీస్ సెక్టార్ ఏజెన్సీలకు డేటా సేల్ ఆఫర్స్
- పాన్‌నెంబర్స్, ఈ మెయిల్ ఐడీలు, లొకేషన్స్, వెహికల్ హిస్టరీ, బ్యాంకింగ్ డేటా
- టెకీ నగరాలైన హైదరాబాద్, చెన్నై, బెంగళూరులలో డేటా క్యాప్చర్ సంస్థలు
- వైఫై ఆధారిత ప్రత్యేక సాఫ్ట్‌వేర్లను ఉపయోగించి వెబ్‌సైట్ల హ్యాకింగ్
- ప్యాకేజీల ప్రాతిపదికన డేటా బట్వాడా చేస్తున్న సంస్థలు

(ఆంధ్రజ్యోతి, విజయవాడ)

సర్వీసు సెక్టార్‌లో అనేక రంగాల పరిధిలో సేవలు అందించే ఏజన్సీలు, సర్వీసు ప్రొవైడర్లకు ఇటీవల కాలంలో డేటా విక్రయిస్తామన్న ఫోన్ కాల్స్ విపరీతంగా వస్తున్నాయి. ఎవరికి పడితే వారికి ఈ ఫోన్లు రావటం లేదు. ఏరికోరి మార్కెటింగ్ రంగాల్లో ఉన్న వారినే టార్గెట్ చేసుకుని వారికి ఫోన్లు చేస్తున్నారు. ప్రధానంగా నగరంలోని రియల్ ఎస్టేట్ ఏజన్సీలు, డెవలపర్లు, స్కూల్స్, కాలేజీలు, హాస్పిటల్స్, మీ-సేవ, సీఎస్‌సీ కేంద్రాలకు ఇలా ఆయా రంగాలకు అవసరమైన డేటాను ఇచ్చేందుకు ఈ డేటా క్యాప్చర్ సంస్థలు ఆఫర్ చేస్తున్నాయి.

ప్యాకేజీలతో ప్రత్యేక ఆఫర్లు..

కొత్తవారు అయితే నెలకు రూ. 1000, పాత వారు అయితే నెలకు రూ. 5వేల చొప్పున డేటా విక్రయిస్తున్నారు. నెలవారీ ప్యాకేజీలు, త్రైమాసిక ప్యాకేజీలు, అర్ధ సంవత్సర, సంవత్సర, లైఫ్‌టైమ్ వంటి ప్యాకేజీలతో అట్రాక్ట్ చేస్తున్నారు. ప్యాకేజీలు తీసుకున్న వారికి వ్యాలిడిటీ ఆధారంగా ప్రతిరోజూ అప్‌డేటెడ్ డేటాను అందిస్తూ ఉంటాయి. వాట్సప్, మెయిల్ ద్వారా ఈ డేటాను అందిస్తుంటాయి. ఫోన్ కాల్స్ ద్వారా, వాట్సప్ ద్వారా డేటా క్యాప్చర్ సంస్థలు టచ్‌లోకి వస్తుంటాయి. తమ వ్యాపారాన్ని పెంచుకునేందుకు ఈ డేటా ఎంతగానో సహాయపడుతుందన్న ఉద్దేశ్యంతో ప్యాకేజీలు తీసుకునే వారు కూడా పెద్ద సంఖ్యలో ఉంటున్నారు.

వ్యక్తిగత సమాచారం సేకరణ

పేర్లు, ఫోన్ నెంబర్లే కాదు.. పాన్ నెంబర్లు, డ్రైవింగ్ లైసెన్స్ వంటివి కూడా ఇస్తున్నారు. వ్యక్తిగత సమాచారాన్ని కూడా ఈ సంస్థలు సేకరిస్తుండటం గమనార్హం. మీరు ఎక్కడ ఉంటారో కూడా తెలిపేలా లొకేషన్స్‌ను కూడా అందిస్తున్నాయి. విభాగాల వారీగా చూస్తే రవాణాశాఖకు సంబంధించి దాదాపుగా మీ లైసెన్సులు, ఆర్‌సీ నెంబర్లు, వాహనాల డేటా మొత్తం అందిస్తున్నారు. ఫైనాన్స్ సంస్థలు, ఇన్సూరెన్స్ సంస్థలకు ఈ డేటాను విక్రయిస్తున్నారు. బ్యాంకింగ్ డేటాను కూడా విక్రయిస్తున్నారు. ఈ రంగం అని కాకుండా ప్రతి రంగానికి సంబంధించిన డేటాను విక్రయిస్తున్నారు.

డేటా సేకరణ ఇలా..

డేటాను ఈ సంస్థలు ఎలా సేకరించగలుగుతున్నాయంటే.. టెకీ నగరాలైన హైదరాబాద్, బెంగళూరు, చెన్నై కేంద్రాలుగా పనిచేస్తున్న కొన్ని డేటా క్యాప్చరింగ్ సంస్థలు ఈ డేటా బిజినెస్ చేస్తున్నాయి. డేటా బిజినెస్ చేసే సంస్థలు తమ సంస్థల పేర్లను కానీ, ప్రధాన కార్యాలయాలు ఎక్కడ ఉంటాయో మాత్రం చెప్పరు. కేవలం ఫలానా రాష్ట్రంలో తమ కేంద్రాలు ఉన్నాయనే చెబుతారు. ఈ సంస్థలు వైఫై ఆధారితంగా ప్రత్యేక సాఫ్ట్‌వేర్ల ద్వారా డేటాను సేకరిస్తాయని ప్రాథమికంగా వాళ్ల సర్వీసు ప్రొవైడర్లకు చెబుతున్న దానిని బట్టి తెలుస్తోంది. ప్రధాన కేంద్రాలలో ఉండే సర్వర్లలో డేటాను నిక్షిప్తం చేస్తూ వాటిని ప్రాసెసింగ్ చేస్తూ ప్యాకేజీల ప్రాతిపదికన అప్‌లోడ్ చేస్తున్నారు. ఈ డేటా కూడా మనం కోరుకున్న విధంగానే ఇవ్వటం జరుగుతుంది. రాష్ట్ర వ్యాప్తంగా కావాలంటే ఆ విధంగా ఇస్తారు. ప్రాంతీయంగా కావాలన్నా, జిల్లాలు, నియోజకవర్గాల స్థాయిలో కావాలన్నా డేటా ఇస్తారు.

కార్తీక స్నానాలకు పటిష్ఠ ఏర్పాట్లు

- నేడు మంగినపూడి బీచ్‌లో సముద్ర స్నానాలు
- లక్షన్నర మంది వచ్చే అవకాశం



మంగినపూడి బీచ్‌లో..

బోటులో సాగర తీరం వెంబడి పర్యటిస్తున్న జిల్లా ఎస్పీ, పోలీసులు

మచిలీపట్నం టౌన్, నవంబరు 14 (ఆంధ్రజ్యోతి) : కార్తీకపౌర్ణమి సందర్భంగా మంగినపూడి బీచ్‌లో శుక్రవారం పవిత్ర స్నానాలకు జిల్లా యంత్రాంగం పెద్ద ఎత్తున ఏర్పాట్లు చేసింది. కలెక్టర్ డీకే బాలాజీ ఆధ్వర్యంలో అన్ని శాఖల అధికారులు గురువారం బీచ్‌ను సందర్శించారు. యాత్రికులకు తాగునీరు, అల్పాహారం, మహిళలకు తాత్కాలిక మరుగుదొడ్లు, వృద్ధులకు ప్రత్యేక ఆటోలు ఏర్పాటు చేశారు. జిల్లా పంచాయతీ అధికారి అరుణ, ఎలక్ట్రికల్ ఎస్ఈ సత్యానందం, ఎండీవో వెంకటేష్, ఆర్డీవో స్వాతి ఏర్పాట్లను పర్యవేక్షించారు. బీచ్‌లో వాహనాలకు ప్రత్యేక పార్కింగ్ ఏర్పాటు చేశారు. దత్తరామేశ్వరానికి వచ్చే భక్తుల పర్యవేక్షణకు పోలీసు పికెట్ ఏర్పాటు చేశారు. ఏర్పాట్లను కూటమి నేతలు గోపు సత్యనారాయణ, లంకే హరికృష్ణ, లంకే శేషగిరిరావు తదితరులు పర్యవేక్షించారు. భక్తులు అధిక సంఖ్యలో వచ్చే అవకాశాలు ఉన్నందున పాండురంగ స్వామి దేవాలయంలో ప్రత్యేక పోలీసు పికెట్ ఏర్పాటు చేశారు.

యాత్రికులకు ఇబ్బందులు కలిగించొద్దు : డీఎస్పీ



బీచ్‌కు వచ్చే యాత్రికులకు ఏ విధమైన ఇబ్బందులు కలగకుండా ఏర్పాట్లు చేసినట్టు డీఎస్పీ సుభాన్ తెలిపారు. గురువారం బందరు రూరల్ స్టేషన్‌లో విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. విజయవాడ, గుడివాడ, చల్లపల్లి నుంచి వచ్చే భక్తులు చిలకలపూడి సెంటర్ నుంచి బీచ్‌కు వెళ్లాలన్నారు. బంటుమిల్లి నుంచి వచ్చే భక్తులు పెదపట్నం, కానూరు మీదుగా రావాలన్నారు. రోడ్ల పక్కన పార్కింగ్ చేయవద్దన్నారు. చిన్నపిల్లలకు ట్యాగ్‌లు వేస్తారన్నారు. భక్తులు విలువైన వస్తువులు, ఆభరణాలను తీసుకురావద్దన్నారు. ఆర్‌పేట సీఐ ఏసుబాబు, రూరల్ ఎస్ఐలు సత్యనారాయణ, నాగరాజులు పాల్గొన్నారు.

హంసలదీవిలో ఎస్పీ పర్యటన..

కోడూరు : కోడూరు మండల శివారు హంసలదీవి సాగర తీరం వెంబడి జిల్లా ఎస్పీ ఆర్.గంగాధర్‌రావు గురువారం పర్యటించారు. ఈ సందర్భంగా పాలకాయితిప్ప వద్ద నుంచి ప్రత్యేక బోట్లు హంసలదీవి పవిత్ర కృష్ణ సంగమ ప్రాంతం వద్దకు వెళ్లి పరిశీలించారు. ఈ సందర్భంగా కార్తీక పౌర్ణమికి వచ్చే భక్తులకు ఎలాంటి ఆటంకం కలగకుండా భద్రతకు కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేయాలని సూచించారు. కార్యక్రమంలో డీఎస్పీ మురళీధర్, అవనిగడ్డ సీఐ యువకుమార్, కోడూరు, అవనిగడ్డ ఎస్ఐలు చాణిక్య, శ్రీనివాస్, మెరైన్ సీఐ సురేష్ రెడ్డి, సిబ్బంది పాల్గొన్నారు.

పాలకాయితిప్ప వద్ద ఏర్పాట్లు పూర్తి

పాలకాయితిప్ప బీచ్ వద్ద కార్తీక పౌర్ణమి సందర్భంగా శుక్రవారం విచ్చేసే భక్తుల సౌకర్యార్థం పూర్తిస్థాయి ఏర్పాట్లు చేస్తున్నట్టు తహసీల్దార్ శ్రీను నాయక్ తెలిపారు. సాగర తీరం వద్ద మూడు వైద్య శిబిరాలు, నాలుగు మరుగుదొడ్లు, మూడు బోట్లలో గజ ఈతగాళ్లతో పర్యవేక్షణ, మంచినీటి సదుపాయం ఏర్పాటు చేస్తున్నట్టు తెలిపారు. అవనిగడ్డ డీఎస్పీ మురళీధర్, సీఐ యువకుమార్ పర్యవేక్షణలో కోడూరు ఎస్ఐ చాణిక్య ఆధ్వర్యంలో 60 మంది పోలీసు సిబ్బందితో ప్రత్యేక ఏర్పాట్లుచేస్తున్నట్టు తెలిపారు.



దుర్గామల్లేశ్వర దేవస్థానంలో సహస్రలింగార్చన చేస్తున్న అర్చకులు

దుర్గగుడిలో సహస్ర లింగార్చన సేవ

వన్‌టౌన్, నవంబరు 14 (ఆంధ్రజ్యోతి): కార్తీక మాసం సందర్భంగా దుర్గగుడిలో సహస్రలింగార్చన సేవలు కొనసాగుతున్నాయి. గురువారం అర్చకులు భక్తి ప్రపత్తులతో వేదమంత్రసహితంగా నిర్వహించారు. స్వామి వారికి పుష్పాలు, బిల్వాలతో అలంకరించారు.

దుర్గమ్మ సేవలో హీరో సాయిధరమ్ తేజ్

దుర్గామల్లేశ్వర దేవస్థానంలో కనకదుర్గమ్మను సినీహీరో సాయిధరమ్ తేజ్ గురువారం దర్శించుకున్నారు. అమ్మవారి దర్శనానంతరం ఆయనకు వేద పండితులు వేద ఆశీర్వచనం అందజేశారు. ఆలయ ఈవో రామారావు, డిప్యూటీ ఈవో రత్నరాజు, అర్చకులు ప్రసాదం, చిత్రపటం, శేష వస్త్రం అందజేశారు.

కళావేదికపై కూచిపూడి నృత్యం..

విజయవాడకు చెందిన ఎస్.ఆర్.నందిక దుర్గగుడి కళావేదిక పై గురువారం కూచిపూడి నృత్య ప్రదర్శన చేసింది. పలు కీర్తనలకు చక్కటి అభినయం చేసి హర్షధ్వానాలు అందుకుంది. డిప్యూటీ ఈవో రత్నరాజు సర్టిఫికెట్లు, ప్రసాదాలను అందజేసి అభినందించారు.



నృత్య కళాకారులతో డిప్యూటీ ఈవో రత్నరాజు

వేర్వేరు ప్రమాదాల్లో ఇద్దరి దుర్మరణం

- పలువురికి తీవ్ర గాయాలు

ఉయ్యూరు, నవంబరు 14 (ఆంధ్రజ్యోతి) : మోటార్‌సైకిల్‌పై వస్తూ కొద్దిసేపటిలో ఇంటికి చేరుకుంటామనగా ఆ దంపతులను గుర్తుతెలియని కారు ఢీకొని భర్త అక్కడికక్కడే మృతి చెందాడు. భార్యకు స్వల్పగాయాలయ్యాయి. ఈ సంఘటన బుధవారం రాత్రి విజయవాడ-



ప్రమాద స్థలాన్ని పరిశీలిస్తున్న ఎస్పీ గంగాధరరావు

మచిలీపట్నం జాతీయ రహదారిపై ఆకునూరు ఫ్లైవోవర్‌పై జరిగింది. ఉయ్యూరు రూరల్ ఎస్సై కె.సురేశ్ తెలిపిన వివరాల ప్రకారం.. పమిడిముక్కల స్టేషన్‌లో మత్తే రామ కోటేశ్వరరావు(37) కోర్టు కానిస్టేబుల్, గొడవర్రు డిస్టలరీ వద్ద ఎక్సైజ్ కానిస్టేబుల్‌గా విధులు నిర్వహిస్తున్న అతడి భార్య దుర్గాభవాని కలిసి బుధవారం రాత్రి ద్విచక్ర వాహనంపై కంకిపాడు నుంచి గుడ్లవల్లేరు మండలం డోకిపర్రులోని ఇంటికి వస్తున్నారు. ఆకునూరు ఫ్లైవోవర్‌పై వెనుక నుంచి కారు వీరి వాహనాన్ని వేగంగా ఢీకొంది. రామకోటేశ్వరరావు అక్కడికక్కడే మృతిచెందగా దుర్గాభవానికి స్వల్ప గాయాలయ్యాయి. ప్రమాద సమాచారం తెలిసిన జిల్లా ఎస్పీ ఆర్.గంగాధరరావు కలిసి సంఘటనా స్థలానికి చేరుకుని పరిశీలించారు. దుర్గాభవానీని చికిత్స నిమిత్తం ఉయ్యూరు ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు. మృతదేహన్ని పోస్టుమార్టం నిమత్తం మార్చురీకి తరలించి కేసు నమోదుచేసి దర్యాప్తుచేస్తున్నారు. వీరికి పాప, బాబు ఉన్నారు.



ప్రమాదంలో రోడ్డుపై పడిన కూలీలు

బైక్‌ను ఢీకొన్న వాహనం

జగ్గయ్యపేట: జాతీయ రహదారిపై జగ్గయ్యపేట సమీపంలో ఫుడ్ ప్లాజా సమీపంలో బైక్‌పై వస్తున్న ముగ్గురు కూలీలను గుర్తు తెలియని వాహనం ఢీకొనటంతో ఒకరు అక్కడికక్కడే మృతి చెందగా, ఇద్దరికి తీవ్ర గాయాలైన సంఘటన గురువారం మధ్యాహ్నం జరిగింది. పెనుగంచిప్రోలు మండలం అనిగండ్లపాడు గ్రామానికి చెందిన కూలీలు చిల్లకల్లు వైపు వెళ్తుండగా ఫుడ్‌ప్లాజా క్రాసింగ్ వద్ద ఎదురుగా వస్తున్న గుర్తుతెలియని వాహనం వేగంగా ఢీకొంది. ప్రమాదంలో అనిగండ్లపాడుకు చెందిన పాపట్ల ఏసురాజు (22), కేసర చందు (25), దోసపాటి భిక్షాలు (35) ఎగిరి రోడ్డుపై పడ్డారు. వీరిలో దోసపాటి భిక్షాలు తల ఛిద్రమై పేగులు బయట పడి అక్కడికక్కడే దుర్మరణం చెందగా, మిగిలిన ఇద్దరి పరిస్థితి విషమంగా ఉంది. ప్రభుత్వాసుపత్రిలో ప్రథమ చికిత్స అనంతరం వారిని విజయవాడలోని ప్రైవేట్ ఆసుపత్రికి తరలించారు. పోలీసులు దర్యాప్తులో బైక్‌ను ఢీకొన్న వాహనం విజయవాడ నుంచి వస్తున్న వ్యాన్‌గా గుర్తించారు. కేడీసీసీ బ్యాంకు మాజీ ఛైర్మన్, నియోజకవర్గ వైసీపీ సమన్వయకర్త తన్నీరు నాగేశ్వరరావు, ఎంపీపీ మార్కపుడి గాంధీ, అనిగండ్లపాడు నేత బ్రహ్మం తదితరులు క్షతగాత్రులను పరామర్శించారు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

రాంపిళ్ల నరసాయమ్మకు ఘనంగా వీడ్కోలు

- పలువురు ప్రముఖుల నివాళి

చిట్టినగర్, నవంబరు 14 (ఆంధ్రజ్యోతి) : బంధుమిత్రులు, అభిమానుల అశ్రునయనాల మధ్య స్వాతంత్ర్య సమరయోధురాలు రాంపిళ్ల నరసాయమ్మ అంతిమయాత్ర గురువారం జరిగింది. పాలఫ్యాక్టరీ సమీపంలోని నరసాయమ్మ స్వగృహం వద్ద పలువురు ప్రముఖులు ఆమెకు అంజలి ఘటించారు. కృష్ణామిల్క్ యూనియన్ ఛైర్మన్ చలసాని ఆంజనేయులు, ఆంధ్ర ఆర్ట్స్ అకాడమి అధ్యక్షుడు గోళ్ల నారాయణరావు, బీజేపీ జిల్లా అధ్యక్షుడు అడ్డూరి శ్రీరామ్, భోగవల్లి శ్రీధర్, పోతిన బేసుకంఠేశ్వరుడు, కార్పొరేటర్లు తదితరులు నివాళులు అర్పించారు. స్వాతంత్ర్య ఉద్యమంలో ఆమె సేవలను కొనియాడారు.



నరసాయమ్మ పార్థివ దేహానికి నివాళులర్పిస్తున్న చలసాని ఆంజనేయులు

పలువురు ప్రముఖుల సంతాపం

స్వాతంత్ర్య సమరయోధురాలు రాంపిళ్ల నరసాయమ్మ మృతి తీరని లోటని హర్యానా మాజీ ముఖ్యమంత్రి భూపేందర్ సింగ్ హుడా తన సంతాప సందేశంలో పేర్కొన్నారు. స్వాతంత్ర్య సమరయోధుల వారసుల సంఘం జాతీయ కార్యదర్శి రాంపిళ్ల జయప్రకాష్‌కు తమ సందేశాన్ని పంపించారు. సమరయోధుల సంఘం జాతీయ ప్రధాన కార్యదర్శి సత్యానందయాజి తన సంతాపం సందేశంలో ఆమె ఆత్మకు భగవంతుడు శాంతిని ప్రసాదించాలని ప్రార్థిస్తున్నట్టు తెలిపారు.

ప్రభుత్వ కళాశాలలకు నారాయణ సహకారం

- మంత్రి నారాయణ వెల్లడి

వన్‌టౌన్, నవంబరు 14 (ఆంధ్రజ్యోతి) : ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో ఉత్తీర్ణత శాతం పెంచేందుకు నారాయణ విద్యాసంస్థల నుంచి పూర్తి సహకారం అందిస్తామని మునిసిపల్, పట్టణాభివృద్ధిశాఖ మంత్రి పొంగూరు నారాయణ అన్నారు. విజయవాడలోని మేరీ స్టెల్లా కాలేజీ ఆడిటోరియంలో ఇంటర్ బోర్డు ఆధ్వర్యంలో జరిగిన వర్క్‌షాప్‌లో పాల్గొన్న మంత్రి అధ్యాపకులకు పలుసూచనలు చేశారు. విద్యార్థులను ఎలా చదివించాలి, ఎలా ర్యాంకులు పొందాలి బోధనా ప్రణాళికలు ఎలా ఉండాలి, పోటీ పరీక్షల్లో పాల్గొని నైపుణ్యాలను ఎలా పెంచుకోవాలన్న అంశాలపై మంత్రి పలుసూచనలు చేశారు. పట్టుదల ఉంటే సాధించలేనిది లేదని, ఆ మేరకు విద్యార్థులకు అవసరమైన విద్యాబోధన చేయాలని అధ్యాపకులకు సూచించారు. ఈఏపీ సెట్ రాసే విద్యార్థులకు నారాయణ విద్యాసంస్థల నుంచి మెటీరియల్ అందిస్తామని చెప్పారు. లెక్కల మాస్టరు అయిన మంత్రి విద్యార్థులకు లెక్కలు ఎలా బోధించాలనే దానిపై వర్క్‌షాప్‌లో అధ్యాపకులకు ఉదాహరణలతో సహా వివరించారు. కార్యక్రమంలో ఇంటర్ బోర్డు డైరెక్టర్ కృతికా శుక్లా, ప్రాంతీయ సంయుక్త సంచాలకులు, ఆర్ఐవోలు, జిల్లా వృత్తి విద్యా ఆఫీసర్లు, ఐదు రీజనల్ సెంటర్ల కళాశాలల ప్రిన్సిపాల్స్, అధ్యాపకులు తదితరులు పాల్గొన్నారు.



కృష్ణా జిల్లా ప్రభుత్వ ఆసుపత్రిలో ప్రత్యేక ఓపీని ప్రారంభిస్తున్న డాక్టర్ ఆశలత

జిల్లా ప్రభుత్వ ఆసుపత్రిలో గర్భిణులకు ప్రత్యేక ఓపీ

మచిలీపట్నం టౌన్, నవంబరు 14 (ఆంధ్రజ్యోతి) : జిల్లా ప్రభుత్వ ఆసుపత్రిలో గర్భిణీలకు ప్రత్యేక ఓపీ విభాగాన్ని ఏర్పాటు చేశారు. మంత్రి కొల్లు రవీంద్ర ఆదేశాల మేరకు ఆసుపత్రి సూపరింటెండెంట్ ఆశలత గురువారం గర్భిణులు, గైనిక్ పేషెంట్లకు ప్రత్యేక ఓపీని ప్రారంభించారు. గర్భిణీలు క్యూలో ఇబ్బందులు పడుతున్నందున ప్రజాదర్బార్‌లో ఇచ్చిన వినతిపత్రం మేరకు ప్రత్యేక కౌంటర్ ఏర్పాటు చేయాలని కొల్లు రవీంద్ర సూచించారు. ప్రత్యేక విభాగం ప్రారంభోత్సవంలో డిప్యూటీ సూపరింటెండెంట్ శ్రీనివాస్, ఆర్ఎంవో నిరంజన్, ఓపీ విభాగం మెడికల్ ఆఫీసర్ విజయకృష్ణ, గైనిక్ హెచ్ఓడీ భగత్ సింగ్, ఎన్టీఆర్‌వైద్యసేవల మెడికల్ ఆఫీసర్ ప్రమీలతో పాటు అధికారులు పాల్గొన్నారు.



విద్యార్థులతో కళాశాల పాలకవర్గం

పవర్‌లిఫ్టింగ్‌లో పతకాలు

గుడివాడ, నవంబరు 14 (ఆంధ్రజ్యోతి) : కృష్ణా విశ్వవిద్యాలయ అంతర్ కళాశాలల పవర్ లిఫ్టింగ్, బాడీ బిల్డింగ్ పోటీల్లో స్థానిక ఏఎన్ఆర్ కళాశాల విద్యార్థులు పలు పతకాలు సాధించినట్టు ప్రిన్సిపాల్ పి.జె.ఎస్. కుమార్ తెలిపారు. గురువారం కళాశాల ఆవరణలో విజేతలకు అభినందన కార్యక్రమం నిర్వహించారు. మహిళల విభాగంలో 49 కేజీల విభాగంలో బత్తిన తేజస్వీ వెండిపతకం, పురుషుల విభాగం 59 కేజీల విభాగంలో బోలెం అభిషయ్ స్వర్ణ పతకం, 83 కేజీల విభాగంలో బొల్లా శ్రీనివాసు స్వర్ణ పతకం, 105 కేజీల విభాగంలో నాగులపల్లి సుహాస్ స్వర్ణ పతకం, బెంచ్‌ప్రెస్‌లో వెండిపతకం, బాడీ బిల్డింగ్ పోటీల్లో 65 కేజీల విభాగంలో ఎస్.సతీష్‌కుమార్ కాంస్య పతకం, 55కేజీల విభాగంలో బోలెం అభిషయ్ వెండి పతకం సాధించినట్టు తెలిపారు. జాతీయ పవర్ లిఫ్టింగ్ పోటీలకు నాగులపల్లి సుహాస్ అర్హత సాధించినట్టు తెలిపారు. విజేతలను ఎల్.ఆర్.కె ప్రసాద్, కార్యదర్శి కె.ఎస్ అప్పారావు, అధ్యాపకులు, విద్యార్థులు అభినందించారు.

బ్రాయిలర్ ధరలు



అమరావతి	(రూ.లలో)
బ్రాయిలర్ బర్డ్	115,124, 135
చికెన్ విత్ స్కిన్	216
చికెన్ స్కిన్‌లెస్	226

నెక్ కోడిగుడ్డు ధర (100)

విజయవాడ జోన్ రైతు ధర రూ. 540

పంచాయతీల అభివృద్ధి ప్రణాళికపై శిక్షణ

ఉయ్యూరు, నవంబరు 14 (ఆంధ్రజ్యోతి) : పంచాయతీల అభివృద్ధి ప్రణాళికలపై గ్రామసర్పంచ్‌లు, ఎంపీటీసీ సభ్యులు, పంచాయతీ కార్యదర్శులు, వీవోలకు మండల పరిషత్ కార్యాలయంలో గురువారం ఒక రోజు శిక్షణా కార్యక్రమం నిర్వహించారు. ఎంపీడీవో ఈ సందర్భంగా మాట్లాడుతూ 2025- 2026 సంవత్సరానికి గ్రామాలు సమగ్ర అభివృద్ధి సాధించే విధంగా ప్రణాళికలు ఉండాలన్నారు. శిక్షణ రిసోర్స్ పర్సన్‌గా సుబ్బారావు, కుమార్, విశ్రాంత హెచ్‌ఎం విశ్వమోహన్, ఈవోపీఆర్డీ కోటేశ్వరరావు వ్యవహరించనున్నట్టు తెలిపారు.



సేకరించిన ధాన్యాన్ని మిల్లుకు జెండా ఊపి ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే బోడె ప్రసాద్

చివరి గింజనూ కొంటాం

ఎమ్మెల్యే బోడె ప్రసాద్

కంకిపాడు, నవంబరు 14 (ఆంధ్రజ్యోతి) : రైతులు కష్ట పడి పండించిన ధాన్యాన్ని చివరి గింజ వరకు కొనుగోలు చేస్తామని పెనమలూరు ఎమ్మెల్యే బోడె ప్రసాద్ తెలిపారు. మండలంలోని కొలవెన్ను గ్రామంలో గురువారం ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బోడె ప్రసాద్ మాట్లాడుతూ ధాన్యం కొనుగోలు కేంద్రాల ఏర్పాటుకు సంబంధించిన ప్రక్రియను రెండు నెలల ముందునుంచే సంబంధిత మంత్రి నాదెండ్ల మనోహర్ పరిశీలిస్తున్నారని తెలియజేశారు. రైతులకు, ప్రభుత్వానికి మధ్య దళారీ వ్యవస్థ నిర్మూలనే కూటమి ప్రభుత్వ ముఖ్య లక్ష్యమన్నారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ భవన్నారాయణ, ఎంపీపీ నెరుసు రాజ్యలక్ష్మీ, సర్పంచ్ చొరగూడి సురేష్, ఉపసర్పంచ్ కంచర్ల చిన్ని, టీడీపీ మండల అధ్యక్షుడు సుదిమళ్ల రవీంద్ర, టీడీపీ, జనసేన పార్టీ నియోజకవర్గ సమన్వయకర్త ముప్పా రాజ, స్థానిక టీడీపీ నాయకులు పాల్గొన్నారు.

విద్యుత్ చార్జీల పెంపును ఉపసంహరించుకోవాలి

కంకిపాడు, నవంబరు 14 (ఆంధ్రజ్యోతి) :విద్యుత్ ట్రూ అప్ చార్జీల పేరుతో ప్రజలపై మోపుతున్న విద్యుత్ భారాన్ని ప్రభుత్వం ఉప సంహరించుకోవాలని సీపీఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యుడు పంచకర్ల రంగారావు డిమాండ్ చేశారు. విద్యుత్ చార్జీల పెంపును నిరసిస్తూ తహసీల్దార్ కార్యాలయం వద్ద గురువారం నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా రంగా రావు మాట్లాడుతూ పెంచిన ధరలను తక్షణం ఉపసంహరించుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. కార్యక్రమంలో కార్యదర్శి తాడంకి నరేష్, మండల కమిటీ సభ్యులు వి. శివశంకర్, సీహెచ్ శ్రీహరి, వి. జాన్‌మోజస్, జె.రవి, తదితరులు పాల్గొన్నారు.



తహసీల్దార్ కార్యాలయం వద్ద సీపీఎం నాయకుల ధర్నా

ఉయ్యూరు : పెంచిన విద్యుత్ ట్రూ అప్ చార్జీలు, పెరిగిన నిత్యావసరాల ధరలు తగ్గించాలని డిమాండ్ చేస్తూ గురువారం సీపీఎం ఆధ్వర్యంలో తహసీల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా చేశారు. ఈ సందర్భంగా సీపీఎం ఉయ్యూరు పట్టణ కార్యదర్శి బి.రాజేశ్ మాట్లాడారు. అనంతరం తహసీల్దార్ కార్యాలయంలో వినతి పత్రం అందజేశారు. పట్టణ కమిటీ సభ్యుడు వీరయ్య, తిరుపతిరావు, అన్నే సుబ్బారావు, రత్నం భాస్కర రావు, బి.కీర్తి పాల్గొన్నారు.

గన్నవరం: కరెంట్ సర్దుబాటు చార్జీలకు వ్యతిరేకంగా సీపీఎం ఆధ్వర్యంలో గురువారం స్థానిక తహసీల్దారు కార్యాలయం వద్ద నిరసన కార్యక్రమం జరిగింది. అనంతరం తహసీల్దారు కెవి శివయ్యకు వినతి పత్రాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో సీపీఎం మండల కార్యదర్శి మల్లంపల్లి అంజనేయులు, మరియదాసు, ఏసుదాసు, తాతబ్బాయి, సర్దార్, తదితరులు పాల్గొన్నారు.

పెనమలూరు: ప్రజాపోరు కార్యక్రమాన్ని పెనమలూరు తహసీల్దారు కార్యాలయం వద్ద గురువారం నిర్వహించారు. ఈసందర్భంగా సీపీఎం నాయకులు ప్రజల సమస్యలపై తహసీల్దారు గోపాలకృష్ణకు వినతిపత్రం అందించారు. కార్యక్రమంలో ఉప్పాడ త్రిమూర్తులు, మస్తానవలి, కాసిం, లక్ష్మీనారాయణ, బాబు, కరీం, పాతాళలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

హనుమాన్‌జంక్షన్): ప్రజల సమస్యలను పరిష్కరించాలని సీపీఎం, సీఐటీయూ బాపులపాడు మండల కమిటీ ఆధ్వర్యంలో గురువారం తహసీల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. రాష్ట్ర ప్రభుత్వం ఉద్యోగ ఉపాధి అవకాశాలను కల్పించాలని సీపీఎం మండల కార్యదర్శి బేతశ్రీనివాసరావు, సీఐటీయూ మండల కార్యదర్శి నల్లి అంజనేయులు డిమాండ్ చేశారు. అనంతరం తహసీల్దార్ నాగభూషణంకు వినతిపత్రం అందజేశారు.

కేన్సర్ స్ర్కీనింగ్ పరీక్షలు

ఉయ్యూరు, నవంబరు 14 (ఆన్‌లైన్) : మండలంలో జరుగుతున్న ముందస్తు కేన్సర్ పరీక్షలను డీఎంహెచ్‌వో జి.గీతాబాయి గురువారం పరిశీలించారు. చినఓగిరాల పీహెచ్‌సీ పరిధి ఆనందపురంలో పీహెచ్‌సీ అధికారి నూతక్కి తేజశ్విని అడిగి తెలుసుకుని సిబ్బందికి పలు సూచనలు చేశారు. కాటూరు పీహెచ్‌సీ ఆధ్వర్యంలో డాక్టర్ శొంటి శివరామకృష్ణ , వైద్య, ఆరోగ్య సిబ్బంది గ్రామాల్లో ముందస్తు పరీక్షలు నిర్వహించారు.

హనుమాన్‌జంక్షన్: బాపులపాడు పీహెచ్‌సీ వైద్యాధికారి మంజూషా ఆధ్వర్యంలో గురువారం కేన్సర్ స్ర్కీనింగ్ పరీక్షల కార్యక్రమాన్ని నిర్వహించారు. సర్వేను ఎంపీపీ వై.నగేష్, జడ్పీటీసీ సభ్యులు కె.గంగాభవాని ప్రారంభించారు. కార్యక్రమంలో జిల్లా మలేరియా అధికారి రామారావు పాల్గొన్నారు. గ్రామంలో అవగాహన ర్యాలీ నిర్వహించారు. టీడీపీ నాయకులు అట్లూరి శ్రీనివాసరావు, గార్లపాటి రాజేశ్వరరావు, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

విద్యార్థుల్లో సృజనాత్మకత వెలికితీతకు గ్రంథాలయాలు దోహదం

హనుమాన్‌జంక్షన్, నవంబరు 14 (ఆంధ్రజ్యోతి): పిల్లల్లో సృజనాత్మకతను వెలికి తీయడానికి గ్రంథాలయాలు దోహదపడతున్నాయని బాపులపాడు ఎంపీపీ వైనగేష్ అన్నారు. బాపులపాడు, వీరవల్లి, కానుమోలు శాఖా గ్రంథాలయాల్లో వారోత్సవాలు గురువారం ప్రారంభించారు. బాపులపాడులో ఎంపీపీ నగేష్, జడ్పీటీసీ సభ్యురాలు గంగాభవాని విద్యార్థులకు శుభాకాంక్షలు తెలియజేశారు. సర్పంచ్ సరిపల్లి కమలాభాయి కూటమి నాయకులు పాల్గొన్నారు. బాపుల పాడు జడ్పీహైస్కూల్‌లో హెచ్‌ఎం నాగేశ్వరావు విద్యా ర్థులకు ఆటలు, సాంస్కృతిక పోటీలు నిర్వహించారు. విజేతలకు ఎంపీపీ నగేష్ జడ్పీటీసీ సభ్యురాలు గంగాభవాని బహుమతులు అందించారు.

కంకిపాడు: ప్రముఖ సామాజిక వేత్త, కంకిపాడు గ్రంథాలయ కమిటీ సభ్యులు తంబాబత్తుల శేషుబాబు ప్రారంభించారు. ముందుగా నెహ్రూ చిత్రపటానికి పూల మాల వేసి నివాళులర్పించారు. గ్రంథాలయాధికారి సీహెచ్ రామకృష్ణ పాల్గొన్నారు.

ఉయ్యూరు: శాఖ గ్రంథాలయంలో ఉయ్యూరు చైర్మన్ వి.సత్యనారాయణ, కమిషనర్ వెంకటేశ్వరరావు, గ్రంథాలయ అధికారి బి.రమణి తదితరులు పాల్గొని బాలలకు స్వీట్లు పంచారు.

గన్నవరం: గ్రంథాలయాలు విజ్ఞాన భాండాగారాలని సర్పంచ్ నిడమర్తి సౌజన్య అన్నారు. నెహ్రూ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. పురుషోత్తపట్నం, ముస్తాబాద గ్రంథాలయాల్లో అధికారులు కృపానందం, జ్యోతికుమారి, పాల్గొన్నారు.

గన్నవరం: మానికొండ శాఖాగ్రంథాలయంలో అభివృద్ధి కమిటీ అధ్యక్షులు నెహ్రూ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఆత్కూరు గ్రంథాలయ అధికారి కృష్ణారావు, తేలప్రోలులో సర్పంచ్ లాం దిబోర పాల్గొన్నారు.



ఢిల్లీ పబ్లిక్ స్కూల్‌లో విద్యార్థుల నృత్యం, గన్నవరంలో మాట్లాడుతున్న సర్పంచ్ సౌజన్య

ఢిల్లీ పబ్లిక్ స్కూల్‌లో

ప్రసాదంపాడు: నిడమానూరులోని ఢిల్లీ పబ్లిక్ స్కూల్‌లో గురువారం బాలల దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. అకడమిక్ డైరెక్టర్ డేవిడ్ రాజు మాజీ ప్రధాని నెహ్రూ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా చిన్నారుల నృత్య ప్రదర్శన ఆహూతుల్ని ఆకట్టుకున్నాయి. విద్యార్థుల తల్లిదండ్రులు వివిధ ఆహారపదార్థాలు, ఆటలు, వివిధ కథల పుస్తకాల విక్రయ స్టాల్‌ను ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో డైరెక్టర్లు పరిమి పవన్ చంద్, కడియాల ప్రవీణ్ కుమార్, ప్రిన్సిపాల్ భవనేశ్వరన్, వైస్ ప్రిన్సిపాల్ సంజయ్‌భాటియా, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

పెనమలూరు : జవహర్‌లాల్ నెహ్రూ జయంతి పురస్కరించుకునిపాఠశాలల్లో బాలల దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. తాడిగడప, పెనమలూరు, కానూరు యనమలకుదురు తదితర గ్రామాల్లోని బాలల దినోత్సవ శుభాకాంక్షలు తెలిపి స్వీట్లు పంపిణీ చేశారు.

ప్రసాదంపాడు: ఎనికేపాడులోని విజ్ఞాన విహార ఇంగ్లీష్ మీడియం హైస్కూల్‌లో ముఖ్య అతిథిగా హాజరైన ఎస్టీఆర్ రూరల్ మండల విద్యాశాఖ అధికారి వెంకటరత్నం ముందుగా నెహ్రూ చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కె.పద్మావతి, పి.సూర్యనారాయణ మూర్తి, హెచ్‌ఎం జి.శైలజ, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

గన్నవరం: ఎంపీడీవో టి.స్వర్ణలత, ఎంఈవోలు, కొండా రవికుమార్, రమావత్ కమల, హెచ్‌ఎం జంగం కుమారి, లక్ష్మీ దుర్గ, తదితరులు పాల్గొన్నారు. మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ అనగాని రవి నెహ్రూ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. సూరంపల్లి జడ్పీహైస్కూల్‌లో ఎంపీడీపీ సభ్యురాలు ఏఈ రాణి, హెచ్‌ఎం హరిచరణ్ పాల్గొన్నారు.

పోరంకిలో సహకార వారోత్సవాలు ప్రారంభం

పెనమలూరు, నవంబరు 14 (ఆంధ్రజ్యోతి): 71వ అఖిల భారత సహకార వారోత్సవాలు పోరంకి ప్రధాన కార్యాలయంలో గురువారం ప్రారంభమయ్యాయి. ఏపీ సహకార యూనియన్ ఎండీ డాక్టర్ అలీ అక్బర్ బాషా సహకార పతాకాన్ని ఆవిష్కరించి వారోత్సవాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎండీ మాట్లాడుతూ గ్రామీణ వ్యవసాయ, పాడి పరిశ్రమ, చేనేత తదితర రంగాల్లో మెరుగైన సేవలు అందించడానికి సంఘాలు కృషి చేయాలని కోరారు. ఈ వారోత్సవాల్లో నూతన ఆవిష్కరణలు, సాంకేతికత వినియోగం, సుపరిపాలన కార్యక్రమాలు, వ్యవస్థాపకత, ఉపాధి కల్పన, మహిళలు, యువత, బలహీన వర్గాల కోసం సహకార సంఘ కార్యక్రమాలు, లక్ష్య సాధనలో మెరుగైన కృషి జరుగుతుందని పేర్కొన్నారు. కార్యక్రమంలో ఎగ్జిక్యూటివ్ అధికారి వెంకటరామారావు, డిప్యూటి రిజిస్ట్రార్ కే మంజువాణి తదితరులు పాల్గొన్నారు.



పతాకాన్ని ఆవిష్కరిస్తున్న ఎండీ డాక్టర్ అలీ అక్బర్ బాషా



విజేతలతో ఏజీఅండ్ ఎస్‌జీఎస్ కళాశాల ప్రిన్సిపాల్ శివనాథ్, సత్యనారాయణ

అంతర్ కళాశాల కబడ్డీ, క్రాస్‌కంట్రీ పోటీల్లో ఏజీఅండ్‌ఎస్‌జీఎస్ విద్యార్థుల ప్రతిభ

ఉయ్యూరు, నవంబరు 14 (ఆంధ్రజ్యోతి): ఇటీవల జరిగిన కృష్ణా విశ్వవిద్యాలయ అంతర్ కళాశాలల కబడ్డీ పోటీల్లో బాలికల విభాగంలో ఏజీఅండ్‌ఎస్‌జీఎస్ కళాశాల విద్యార్థినులు ద్వితీయ స్థానం సాధించారు. నూజివీడు ధర్మాఅప్పారావు డిగ్రీ కళాశాలలో జరిగిన క్రాస్ కంట్రీ(10 కిలోమీటర్ల పరుగు) పోటీల్లో బాలురు ద్వితీయ, బాలికలు ప్రథమస్థానం సాధించారు. క్రాస్ కంట్రీలో అత్యుత్తమ ప్రతిభ కనపరచిన కళాశాల విద్యార్థులు పి.లిఖిత, డి.శివలీల, జె.సర్వణమంజలి, ఇ.రాజీ, కె. సాయిశ్రీ, కె. శివరామకృష్ణ, ఎస్ఎస్‌వి కృష్ణంరాజు ఈనెల 19, 20 తేదీల్లో బెంగళూరు విశ్వవిద్యాలయం నిర్వహించే క్రాస్‌కంట్రీ అఖిల భారత చాంపియన్‌షిప్‌కు ఎంపికయ్యారు. ఈనెల 26 నుంచి 30 వ రకు అలగప్ప యూనివర్సిటీ నిర్వహించే సౌత్‌జోన్ ఇంటర్ యూనివర్సిటీ పోటీలకు సీహెచ్ హారిక, జి.దీక్షిత ఎంపికైనట్లు ప్రిన్సిపాల్ ఎం.శివనాథ్ తెలిపారు. ఈ సందర్భంగా కళాశాలలో గురువారం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో శివనాథ్, ప్రత్యేక అధికారి సత్యనారాయణ విద్యార్థులను అభినందించారు.



వెండి సామగ్రిని అందజేస్తున్న దాతలు

పెరికీడు శివాలయానికి వెండి పూజా సామగ్రి అందజేత

హనుమాన్‌జంక్షన్, నవంబరు 14 (ఆంధ్రజ్యోతి): పెరికీడు ముక్తి కాంత సమేత ముక్తేశ్వరస్వామి ఆలయానికి తిమ్మనీడుకు చెందిన భక్తురాలు జాస్తి విజయలక్ష్మి రూ1.50లక్షల విలువ చేసే వెండి పూజా సామాగ్రిని గురువారం అందజేశారు. విజయలక్ష్మి తన భర్త కృష్ణకిషోర్, మామ రామలింగేశ్వరరావు జ్ఞాపకార్థం వెండి ధార పాత్ర, కంచుగంట బహూకరించారు. కాగా బాపులపాడు గ్రామానికి చెందిన తమ్మలాల శ్రీనివాసరావు, నాగ రంగమ్మ కుటుంబ సభ్యులు రూ.లక్ష విలువ చేసే వెండి ఆభరణాలు అందజేశారు. దాతలను ఆలయ అర్చకులు శ్యామ్, కమిటీ సభ్యులు నందూరు సత్యవేంకటేశ్వరశర్మ, నక్కా బాబు, పుట్టి కోటేశ్వరరావు,షేక్, సాంబశివరావు తదితరులు తీర్థ ప్రసాదాలు అందజేసి అభినందించారు.

ఆలయ అభివృద్ధికి విరాళం

గన్నవరం, నవంబరు 14 (ఆంధ్రజ్యోతి): పాత గన్నవరం లక్ష్మీ తిరుపతమ్మ ఆలయ అభివృద్ధికి బుద్ధవరానికి చెందిన ముక్కామల నరసింహారావు జ్ఞాపకార్థం ఆయన కుమారుడు జానకి రామ్ రూ.లక్ష, విజయవాడకు చెందిన నర్రా సత్యన్నారాయణ, స్వరాజ్యలక్ష్మీ దంపతులు రూ.1,00,116లు, పట్టణానికి చెందిన జాస్తి పిచ్చియ్య, వసుంధర దంపతులు రూ.50వేలు విరాళాన్ని గురువారం ఆలయ కమిటీ అధ్యక్షుడు జాస్తి శ్రీధర్‌కు అందజేశారు. మోదుగుమూడి వేణు, జాస్తి ఫణిశేఖర్, శ్రీనివసరావు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా ఇరుముడులు

గన్నవరం, నవంబరు 14 (ఆంధ్రజ్యోతి): మండలంలోని బుద్ధవరం సగర్లపేట శ్రీ సీతారామచంద్రస్వామి దేవాలయంలో అయ్యప్పస్వాముల ఇరుముడుల కార్యక్రమం గురువారం అత్యంత వైభవంగా జరిగింది. గురుస్వాములు నక్కా ఏడుకొండలు, సాదరబోయిన ఏడుకొండలు ఆధ్వర్యంలో 41రోజులు మండల కాల దీక్ష పూర్తి చేసుకున్న 50 మంది అయ్యప్ప మాలదారులు ఇరుముడులు పట్టించుకున్నారు. అనంతరం భారీ అన్నసంతర్పన జరిగింది. సాయంత్రం స్వాములంతా ఇరుముడులతో శబరిమలై వెళ్లారు.

అంగన్వాడీలకు ఆట పరికరాలు అందజేత

గన్నవరం, నవంబరు 14 (ఆంధ్రజ్యోతి): అంగన్వాడీ సెంటర్‌ల అభివృద్ధిలో ప్రతి ఒక్కరు భాగస్వామ్యం కావాలని ఎంపీడీవో టి.స్వర్ణలత అన్నారు. స్థానిక సింగ్ నగర్ కాలనీ ఎస్‌బీఐ బ్రాంచ్ ఆధ్వర్యంలో రూ. 50వేలు విలువ చేసే ఆట పరికరాలను పలు అంగన్వాడీ సెంటర్‌లకు గురువారం అందజేశారు. స్పందన మానసిక వికాస కేంద్రం సెంటర్‌కు కూడా ఆట పరికరాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో స్వర్ణలత , బ్యాంక్ మేనేజర్ దంతేశ్వరరావు, ఐసీడీఎస్ సూపర్‌వైజర్ సీహెచ్ నాగపద్మావతి తదితరులు పాల్గొన్నారు.

వైభవంగా పుష్పయాగం

గన్నవరం, నవంబరు 14 (ఆంధ్రజ్యోతి): మండలంలోని దావాజీగూడెం శ్రీ సీతారామచంద్రస్వామి దేవస్థానంలో సుందరకాండ పారాయణం కొనసాగుతుంది. తొలుత స్వామివారికి వివిధ రకాల పూలతో వేద పండితులు పుష్ప యాగం నిర్వహించారు. భక్తులకు తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఆలయ అర్చకులు ఎస్.రామాచార్యులు, ప్రముఖులు పాల్గొన్నారు.




దేవతారాధనలో పాల్గొన్న నరసింహారావు, వేద పండితులు తదితరులు

రామలింగేశ్వరస్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు

విజయవాడ కల్చరల్, నవంబరు 14 (ఆంధ్రజ్యోతి) : యనమలకుదురు శ్రీ రామలింగేశ్వర స్వామి దేవస్థానంలో పూజా కార్యక్రమాలు అత్యంత వైభవంగా నిర్వహించారు. ఉదయం గురు ప్రార్థనతో ప్రారంభమైన ఈ వేడుకలు, గణపతి పూజ, పుణ్యాహవాచనం, నాందీ, పంచగవ్య ప్రాసన, దీక్షాధారణ, ఋత్విక్ వరుణ, మహాగణపతి విశేష అభిషేకం వంటి పలు శాస్త్రోక్త పూజలతో ముందుకు సాగాయి. యాగశాలలో ప్రత్యేక కార్యక్రమాలు ఘనంగా నిర్వహించారు. సాయంత్రం అంకురార్పణ, వాస్తు పూజ, వాస్తు హోమం, క్షేత్రపాలక, యోగినీ, నవగ్రహ లింగాలతో భద్రమండల దేవతారాధన, రుద్రక్రమార్చన వంటి వైదిక కార్యక్రమాలు కొనసాగాయి. భక్తులు స్వామి దర్శనం చేసుకొని హోమాలకు హాజరయ్యారు. ఈ కార్యక్రమానికి దేవస్థానం ప్రధాన అర్చకులు జీఆర్‌వీ సాగర్ పర్యవేక్షణ వహించగా ఆలయ కార్యనిర్వాహణాధికారిణి ఎన్.భవానీ, స్వామి వారి చారిటబుల్ ట్రస్టు ఫౌండర్ సంగా నరసింహారావు ఆధ్వర్యంలో ఉచిత ప్రసాద వితరణ నిర్వహించారు.

నేడు గోపరాజు రామచంద్రరాజు జయంతి

సమాజంలో అసమానతలు, కుల, మత ఛాయలు చెరిగిపోవాలని యవ్వనంలోనే కంకణం కట్టుకున్నారు. ప్రజలకు మూఢ నమ్మకాలపై కాకుండా శాస్త్ర సాంకేతిక పరిజ్ఞానాలపై విశ్వాసం ఉండాలని గాఢంగా విశ్వసించారు. అందుకోసం ఎన్నో ఆటుపోట్లను ఎదుర్కొన్నారు. పనిచేసే చోట వ్యతిరేకతనూ మూటగట్టుకున్నారు. చివరికి ఉద్యోగాన్ని వదిలేసి సమాజంలో మార్పు కోసం అడుగులేశారు. ఆయనే గోరా (గోపరాజు రామచంద్రరాజు). హేతువాద ఉద్యమానికి బీజాలు వేసిన గోరా జయంతి సందర్భంగా ప్రత్యేక కథనం..





సహపంక్తి సమావేశంలో గోరా(ఫైల్)

మానవత్వం.. గోరా అభిమతం

యవ్వనంలోనే కుల, మత రేఖలు చెరిపేసి.. కృష్ణాజిల్లా నుంచి నాస్తికత్వ ఉద్యమానికి శ్రీకారం

(ఆంధ్రజ్యోతి, విజయవాడ సిటీలైఫ్)

గోరా అసలు పేరు గోపరాజు రామచంద్రరాజు. కులం, మతం కాకుండా సమాజంలో మానవత్వం పరిమళించాలని విద్యార్థి దశ నుంచే ఆయన బలంగా విశ్వసించారు. అందుకోసం అంచలంచెలుగా పోరాటం మొదలు పెట్టారు. నాస్తికత్వ ఉద్యమానికి కృష్ణాజిల్లాలో మొదటిగా పునాదులు వేశారు. ఆ విత్తనాలను ప్రపంచవ్యాప్తంగా నాటారు. సమాజంలో నీతి కావాలంటే నాస్తికత్వం అవసరమని గాఢంగా విశ్వసించారు. విద్యార్థి దశలో ఆయనను స్నేహితులు నువ్వు మంచివాడివే కానీ నీలో వచ్చిన లోటల్లా ఆ నాస్తికత్వమే అన్నారు. అయినా ఆయన వెనకడుగు వేయలేదు. సాంఘిక అసమానతలను పెంచుతున్న కులవ్యవస్థకు వ్యతిరేకంగా పోరాటం చేశారు.

జంధ్యాన్ని విసిరేసి..కులాన్ని వదిలేసి

కాకినాడ, మద్రాసు నగరాల్లో విద్యాభ్యాసం చేసిన ఆయన మచిలీపట్నం కళాశాలలో వృక్షశాస్త్ర విభాగ ప్రొఫెసర్‌గా పనిచేశారు. నాస్తిక భావాలను వ్యాప్తి చేస్తున్నారని అక్కడ రెండుసార్లు డిస్మిస్ చేశారు. తర్వాత 1940లో ఆయనే ఉద్యోగాన్ని వదిలేశారు. 1928లో బహిరంగంగా తనకు ఏ కులం లేదని ఒంటిపై ఉన్న జంధ్యాన్ని తీసి విసిరేశారు. దీనితో కులం నుంచి ఆయనను బహిష్కరించారు. 1936 నుంచి నాస్తిక ప్రచారం విస్తృతంగా చేశారు. కృష్ణాజిల్లా కనుమూరులో 1942 ఫిబ్రవరి 28, మార్చి ఒకటో తేదీల్లో నాస్తిక ప్రథమ మహాసభలు నిర్వహించారు. వయోజన విద్య, అస్పృశ్యత నిర్మూలన, గ్రామపారిశుధ్యం, మహిళాభివృద్ధి, మూఢనమ్మకాలకు వ్యతిరేకం, జాతీయోద్యమ ప్రచారం, గ్రంథాలయ ఉద్యమం, కులాంతర వివాహాలు, సహ పంక్తి భోజనాలు వంటి కార్యక్రమాలు చేపట్టారు.

పటమటలో నాస్తిక కేంద్రం

తొలుత ముదునూరులో నాస్తిక ప్రచారం మొదలుపెట్టారు. 1947లో ముదునూరు నుంచి విజయవాడ పటమటకు వచ్చి నాస్తిక కేంద్రాన్ని స్థాపించారు. 1949లో సంఘం పత్రికను స్థాపించారు. ఈ నాస్తికత్వాన్ని దేశవ్యాప్తం చేశారు. 1970 జనవరిలో అఖిల భారత నాస్తిక మహాసభలు నిర్వహించారు. ఇటలీ, పశ్చిమజర్మనీ, హాలెండ్, డెన్మార్క్, స్వీడన్, నార్వే, ఫ్రాన్స్, ఇంగ్లండ్, ఐర్లాండ్, అమెరికా, కెనడా, ఫీజీదీవులు, న్యూజిలాండ్, ఆస్ట్రేలియా, ఇండోనేషియా, సింగపూర్, శ్రీలంక దేశాల్లో పర్యటించి నాస్తికత్వాన్ని ప్రచారం చేశారు. అక్కడ నాస్తిక సంఘాలను నెలకొల్పారు. ఇండియన్ రేషనలిస్ట్ అసోసియేషన్ స్థాపకుల్లో గోరా ఒకరు. దీనికి ఆయన అధ్యక్షుడిగా పనిచేశారు. జాతీయ, భూదాన ఉద్యమంతోపాటు హేతువాద ఉద్యమాన్ని సమాంతరంగా నడిపారు. గాంధీజీ, వినోభాతో సంబంధాలు కొనసాగిస్తూనే పెరియర్ ఈవీ రామస్వామినాయకర్, త్రిపురనేని రామస్వామి, ఎస్.రామనాథన్, జీడీ నాయుడు వంటి వారితో సంబంధాలు నడిపేవారు. కృష్ణాజిల్లాలో ప్రారంభించిన నాస్తిక ఉద్యమాన్ని ఆనాడే ఆయన విదేశాలకు తీసుకెళ్లారు. ఇప్పటి విజయవాడలో ఏటా అంతర్జాతీయ నాస్తిక మహాసభలు నిర్వహిస్తారు. ఇక్కడికి విదేశాల నుంచి ప్రతినిధులు హాజరవుతారు.


మహాత్మా గాంధీతో గోరా(ఫైల్)

పేరుకో సిగ్నేచర్

సమాజంలో మార్పు యువతరం మాత్రమే తీసుకురాగలదని బలంగా నమ్మిన వ్యక్తి గోరా. అందుకే నాస్తికత్వ ప్రచారంలో యువకులను భాగస్వాములను చేసుకున్నారు. నాడు విద్యాభ్యాసం చేస్తున్న యువతకు దీని గురించి వివరించేవారు. ఆ మార్పును తన ఇంటి నుంచే చూడాలని భావించారు. గోరా పిల్లలకు మతఛాయలు లేని పేర్లు పెట్టారు. నాడు మూఢ నమ్మకాలు ఎక్కువగా ఉండేవి. పుట్టిన ప్రతి బిడ్డకు తాతల పేర్లు, భగవంతుడి పేర్లను పెట్టేవారు. అమ్మాయిలకు గ్రామదేవతల పేర్లు ఉండేలా నామకరణం చేసేవారు. ఈ వ్యవస్థకు భిన్నంగా గోరా సంతానానికి నామకరణాలు చేశారు. ఆ పేర్ల వెనుక ఒక ఉద్యమస్ఫూర్తి ఉండాలనుకున్నారు. పెద్దకుమార్తెకు మనోరమ అని కొలంబోలో ఉండగా మిత్రులు పేరు పెట్టారు. 1930లో ఉప్పు సత్యాగ్రహం జరుగుతున్నప్పుడు కుమారుడు జన్మించాడు. అతనికి లవణం అని నామకరణం చేశారు. 1932లో గాంధీ ఇర్విన్ ఒడంబడిక సమయంలో మూడో సంతానంగా జన్మించిన కుమార్తెకు మైత్రిగా పేరు పెట్టారు. గాంధీజీ జాతీయ విద్య కోసం ప్రయత్నాలు చేస్తున్న సమయంలో జన్మించిన కుమార్తెకు విద్య అని నామకరణం చేశారు. ఐదో సంతానంగా కుమారుడు 1936 డిసెంబరులో పుట్టాడు. 1937 ప్రారంభంలో ఎన్నికలు జరిగి కాంగ్రెస్ పార్టీ మొదటిసారిగా రాష్ట్రాల్లో అధికారంలోకి వచ్చింది. దీనితో అతడికి విజయం అని పేరు పెట్టారు. 1939లో రెండో ప్రపంచ యుద్ధం ప్రారంభమైనప్పుడు జన్మించిన కుమారుడికి సమరం అని నామకరణం చేశారు. 1941లో ఆయనకు ఏడో సంతానంగా కుమారుడు జన్మించాడు. అది ప్రపంచంలో హిట్లర్, ముసోలినీ టోజో వంటి వారు నియంతలుగా రాజ్యమేలుతున్న సమయం. దీంతో అతడికి నియంత అని పేరు పెట్టారు. ఎనిమిదో సంతానంగా 1945లో కుమార్తె జన్మించింది. అప్పుడు ప్రపంచ వాతావరణం, దేశ పరిస్థితుల్లో మార్పులు మొదలయ్యాయి. దీనితో ఆమెకు మారు అని పేరు పెట్టారు. చివరిగా, తొమ్మిదో సంతానంగా జన్మించిన కుమార్తెకు నౌ అని నామకరణం చేశారు. మనుమలకు మిలాప్, చునావ్, సాదిక్, పవర్, వజీర్, గ్రాం, రాహత్, వికాస్, ఆదేశ్ అని పేర్లు పెట్టారు. మనవరాళ్లకు సకల, సుగతి, క్రాంతి, సూయజ్, రశ్మి, కీర్తి, దీక్ష, జగతి, రజత, సబల అని పేర్లు పెట్టారు. కులమతాలతో సంబంధం లేకుండా వారికి వివాహాలు జరిపించారు.

నాలుగో తరమూ గోరా బాటలోనే..

కులం, మతం లేని సమాజాన్ని చూడాలని గోరా సంకల్పం తీసుకున్నారు. నాస్తిక ఉద్యమానికి ఆయన ఒక్కరే ముందుగా అడుగులు వేశారు. ఇప్పుడు రెండు తెలుగు రాష్ట్రాల్లో 10వేల మంది వరకు నాస్తికత్వం వైపు ఉన్నారు. ఏటా విజయవాడ నాస్తిక కేంద్రంలో జాతీయ, అంతర్జాతీయ సదస్సులు నిర్వహిస్తాం. మేమంతా మూడో తరంలో ఉన్నాం. ఇప్పుడు నాలుగో తరం వచ్చింది. వారూ గోరా ఆశయాలను కొనసాగిస్తున్నారు. ఇక్కడున్న నాస్తిక కేంద్రంలో కులాంతర వివాహాలు జరుగుతాయి. కులాంతర వివాహాలు చేసుకుని కుటుంబ పెద్దలు ఏం చేస్తారోనన్న భయంతో ఉన్న వారికి ఇక్కడ కౌన్సెలింగ్ ఇస్తున్నాం.

\- కీర్తి, గోరా మనవరాలు

దేశభద్రతకు నూతన సాంకేతిక పరిజ్ఞానం అవసరం

» ఎంపీ కేశినేని శివనాథ్ (చిన్ని)

వన్‌టౌన్, నవంబరు 14 (ఆంధ్రజ్యోతి): దేశభద్రత కోసం నూతన సాంకేతిక పరిజ్ఞానాలను అభివృద్ధి చేయడం ఎంతో అవసరమని ఎంపీ కేశినేని శివనాథ్(చిన్ని) అన్నారు. డిఫెన్స్ స్టాండింగ్ కమిటీ పర్యటనలో భాగంగా గురువారం తిరువనంతపురంలోని బ్రహ్మోస్ ఏరో స్పేస్‌ను ఆయన సందర్శించారు. కమిటీ చైర్మన్ రాధామోహన్‌సింగ్ ఆధ్వర్యంలో నిర్వహించిన సమావేశంలో ఎంపీ పాల్గొన్నారు. రక్షణ రంగ అభివృద్ధి కోసం బ్రహ్మోస్ వంటి సంస్థలను మరింతగా ప్రోత్సహించాలని అన్నారు. తర్వాత తిరువనంతపురంలోని సదరన్ ఎయిర్ కమాండ్ హెడ్ క్వార్టర్స్‌ను ఎంపీ సందర్శించారు. అక్కడ నిర్వహించిన సమావేశంలో పాల్గొన్నారు.

జీతాలు చెల్లించండి

» ప్రభుత్వానికి గ్రంథాలయ ఉద్యోగుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు కళ్లేపల్లి మధుసూదనరాజు విజ్ఞప్తి

కృష్ణలంక, నవంబరు 14 (ఆంధ్రజ్యోతి): రాష్ట్రంలోని జిల్లా గ్రంథాలయ సంస్థ ఉద్యోగులకు, పెన్షనర్లకు జీతాలు, పెన్షన్లు నవంబరు 14వ తేదీ దాటుతున్నా ఇంతవరకు జమకాలేదని ఆంధ్రప్రదేశ్ జిల్లా గ్రంథాలయ ఉద్యోగుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు కళ్లేపల్లి మధుసూదనరాజు గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. రాష్ట్రంలోని ఇతర ఉద్యోగులకు అందరికి జీతాలు వచ్చినా తమకెందుకు రాలేదో అని గ్రంథాలయ సంస్థ ఉద్యోగులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారని ఆయన పేర్కొన్నారు. ఒకవైపు గ్రంథాలయ వారోత్సవాలు మొదలై వాటిని ఘనంగా నిర్వహిస్తున్నప్పటికీ తమకు ప్రభుత్వం జీతాలు ఇంకా ఇవ్వలేదని ఉద్యోగులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారని ఆయన పేర్కొన్నారు. ఇప్పటికైనా ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు జీతాలు వచ్చే విధంగా చర్యలు తీసుకోవాలని ఆయన విజ్ఞప్తి చేశారు.


శాస్త్రోక్తంగా పూజలు చేస్తున్న శాప్ చైర్మన్ అనిమిని రవినాయుడు

నూతన చాంబర్‌లోకి శాప్ చైర్మన్

విజయవాడ స్పోర్ట్సు, నవంబరు 14(ఆంధ్రజ్యోతి): నగరంలోని రాష్ట్ర క్రీడాప్రాధికార సంస్థ(శాప్) కార్యాలయంలో ఆధునీకరించిన నూతన చాంబర్‌లోకి శాప్ చైర్మన్ అనిమిని రవినాయుడు గురువారం ప్రవేశించారు. శాస్త్రోక్తంగా పూజలు చేసి, చాంబర్లోకి వెళ్లిన ఆయనకు పలువురు ప్రముఖులు, అధికారులు, ఉద్యోగులు శుభాభినందనలు తెలిపారు. ఈ చాంబర్ నుంచే రాష్ట్రంలో క్రీడల అభ్యున్నతి, మౌలిక వసతుల కల్పనకు, మార్పులకు శ్రీకారం చుడతానని ఆయన హామీ ఇచ్చారు.

కాకినాడ సుబ్బయ్య హోటల్ భోజనంలో కాళ్లజెర్రి

» మానవ హక్కుల కమిషన్ చైర్మన్ ఆగ్రహం

» హోటల్ పరిశీలన.. సీజ్

వన్‌టౌన్, నవంబరు 14 (ఆంధ్రజ్యోతి): గవర్నర్‌పేటలోని కాకినాడ సుబ్బయ్య హోటల్‌లో గురువారం మధ్యాహ్నం ఒక కస్టమర్ భోజనంలో కాళ్లజెర్రి కనిపించింది. ఈ విషయం వ్యక్తిగత పనులపై విజయవాడ వచ్చిన కేంద్ర మానవ హక్కుల కమిషన్ ఇన్‌చార్జి చైర్మన్ విజయభారతి సయాని దృష్టికి వెళ్లగా, ఆమె తనిఖీలు నిర్వహించారు. ఫుడ్ సేఫ్టీ అధికారులు, విజయవాడ మునిసిపల్ అధికారులతో కలిసి హోటల్‌ను పరిశీలించారు. అనంతరం హోటల్‌ను సీజ్ చేస్తూ ఉత్తర్వులిచ్చారు. ప్రజల ప్రాణాలతో చెలగాటమాడితే ఎంతటి వారికైనా చర్యలు తప్పవని ఆమె హెచ్చరించారు.

రైల్వే రక్షణ కవచ్!

» ప్రయాణికుల భద్రతకు పటిష్ఠ వ్యవస్థ

» దక్షిణ మధ్య రైల్వేలో విజయవంతంగా అమలు

» మెయిన్ లైన్‌లో విజయవాడ డివిజన్ అత్యంత కీలకం

» విజయవాడ డివిజన్‌లో అమలు చేసేదెప్పుడు?

(ఆంధ్రజ్యోతి, విజయవాడ): రైలు ప్రమాదాలు జరగటానికి ప్రధాన కారణం సిగ్నలింగ్ సమస్య. ఒకే లైనుపై రెండు రైళ్లు ఎదురెదు రుగా దూసుకురావటం వల్ల జరుగుతున్నవే 99 శాతం మేర ఉంటు న్నాయి. రైలు పట్టాలు తప్పినా ప్రమాదాలు జరుగుతాయి కానీ ప్రస్తుతం అందుబాటులోకి తీసుకువచ్చిన ఎల్‌హెచ్‌బీ బోగీల కారణంగా పట్టాలు తప్పినా అవి బ్యాలెన్స్ చేసుకుంటున్నాయి. ఒకే ట్రాక్‌పై ఎదురెదురుగా 90 నుంచి 100 కిలోమీటర్ల వేగంతో దూసుకు వచ్చే రైళ్లు ఢీ కొన్నప్పుడు మాత్రం ఎల్‌హెచ్‌బీ కోచ్‌లు అయినా కూడా ప్రయాణికులు చనిపోతున్నారు. ఎల్‌హెచ్‌బీ కోచ్‌లు అనేవి కేవలం పట్టాలు తప్పితే వాటిని బ్యాలెన్స్ చేయటా నికే పరిమితమవుతున్నాయి. ఒకే ట్రాక్ మీదకు వచ్చే ప్రమాదాలను నియంత్రిం చగలిగితే తప్ప ప్రయాణికుల భద్రతకు భరోసా ఇవ్వలేని పరిస్థితి నెలకొంది. ఒకే ట్రాక్ మీదకు రైళ్లు ఎందుకు వస్తాయంటే సిగ్నలింగ్ సమస్యలు వచ్చినపుడే జరుగుతుంది. మాన్యు వల్‌గా ఇచ్చే సిగ్నల్స్‌లో ఏమాత్రం పొరపాటు జరిగినా ఒకే ట్రాక్ మీదకు రెండు రైళ్లు వచ్చే ప్రమాదం ఉంటుంది. దీనిని దృష్టిలో పెట్టుకుని ఇటీవల కాలంలో తక్కువ దూరంలో మరిన్ని సిగ్నల్స్ ఏర్పాటు, ఆటో మేటిక్ సిగ్నలింగ్ సిస్టమ్ వంటివి ఏర్పాటు చేస్తున్నారు. ఇవి చాలా వరకు సత్ఫలితాలు ఇస్తున్నా.. ఇటీవల కాలంలో చెన్నైలో జరిగిన ప్రమాదంతో ఇంకా పటిష్ఠమైన వ్యవస్థలను అభివృద్ధి చేయాల్సిన పరిస్థితి ఏర్పడుతోంది. ఇందులో భాగంగా 'కవచ్'ను దక్షిణ మధ్య రైల్వే అధికారులు విజయవంతంగా పరీ క్షించారు. ఒకే ట్రాక్ మీదకు రెండు రైళ్లు దూసుకువస్తుంటే ఈ వ్యవస్థ వల్ల పైలట్లతో సంబంధం లేకుండా రైలు వేగాన్ని తగ్గించేసి వాటిని నిలుపుదల చేస్తుంది. ఇదెలా సాధ్యమవుతుంది? దీని సాంకేతిక విధానాలేమిటో చూద్దాం..



కవచ్ అంటే ఏమిటి?

కవచ్‌ను యాంటీ కొలిజన్ సిస్టమ్ అని కూడా పిలుస్తారు. రైళ్ల భద్రతను పెంచటానికి పూర్తి స్వదేశీ సాంకేతిక పరిజ్ఞానంతో దీనిని రూపొందించారు. ఒకే ట్రాక్‌పైన ఎదు రెదురుగా వచ్చే రైళ్ల ప్రమాదాలను నివారించటం, వెనుక నుంచి రైళ్లు ఢీకొనటం, అతివేగం కారణంగా పట్టాలు తప్పటం, ఎదురుగా వచ్చే వాటిని ఢీకొనాల్సిన పరిస్థితుల్లో ప్రమాదాలను నివారించే వ్యవస్థ ఈ 'కవచ్'. ఆటోమేటిక్ బ్రేకింగ్ సిస్టమ్ (ఏబీఎస్), ఆటోమేటిక్ వార్నింగ్ సిస్టమ్, రేడియో ఫ్రీక్వెన్సీ ఐడెంటిఫికేషన్ (ఆర్‌ఎఫ్‌ఐడీ) ట్యాగ్‌లు, జీపీఎస్ - జీఎస్‌ఎం కమ్యూనికేషన్స్ మిళితంగా 'కవచ్' వ్యవస్థ ఆధారపడి పని చేస్తుంది.

'కవచ్' పనిచేసే విధానం

'కవచ్' వ్యవస్థను ఏర్పాటు చేయాలంటే లోకో పైలట్ల ఇంజిన్ చాంబర్‌లో ప్రత్యేకమైన కవచ్ సాఫ్ట్‌వేర్‌ను ఇన్‌స్టలేషన్ చేస్తారు. ట్రాక్ వెంబడి ఉన్న ప్రతి రైల్వేస్టేషన్‌లో కూడా కవచ్ సాఫ్ట్‌వేర్‌ను ఇన్‌స్టలేషన్ చేస్తారు. ట్రాక్ పొడవునా టెలి కమ్యూనికేషన్ టవర్లను నెలకొల్పుతారు. ట్రాక్‌ల వెంబడి ఆర్‌ఎఫ్‌ఐడీ ట్యాగ్‌లను అమర్చుకుంటూ వెళతారు. ఈ వ్యవస్థలు నిరంతరాయంగా పనిచేస్తాయి. ఒకే ట్రాక్‌లో నిర్ణీత సమయంలో ఎదురెదురుగా రైళ్లు వస్తుంటే చాలా దూరం నుంచే కవచ్ పసిగట్టి వెంటనే లోకో పైలట్లకు వీడియో, ఆడియోతో కూడిన ప్రమాద సంకేతాలను అందిస్తుంది. ఒక వేళ లోకో పైలట్ ప్రతిస్పందించకపోతే కవచ్ సిస్టమ్ ఆటోమేటిక్‌గా పనిచేస్తుంది. వెంటనే రైళ్ల వేగాన్ని తగ్గించేస్తుంది. రైళ్ల మధ్య దూరాన్ని లెక్కించుకుని బ్రేకింగ్ దూరాన్ని అంచనా వేస్తుంది. వెంటనే బ్రేకింగ్ చేయటం ద్వారా రెండు రైళ్లను నిలుపుదల చేస్తుంది. రైల్వే ట్రాక్ వెంబడి ఉన్న ఆర్‌ఎఫ్‌ఐడీ ట్యాగ్‌లు ఎప్పటికప్పుడు కవచ్‌కు వాటి స్థితిగతుల గురించి సమాచారాన్ని ఇస్తాయి. దీంతో రియల్ టైమ్ డేటా ఆధారంగా కవచ్ పనిచూస్తూ రైళ్లను ఢీకొనకుండా నియంత్రిస్తాయి.

దక్షిణ మధ్య రైల్వే పరిధిలో అమలు

కవచ్ వ్యవస్థను మొదటి సారిగా దక్షిణ మధ్య రైల్వే పరిధిలోనే ప్రయోగాత్మకంగా ప్రారంభించి విజయవంతంగా అమలు చేస్తున్నారు. కవచ్ వ్యవస్థ అమల్లో ఉన్న ట్రాక్‌లలో ప్రమాదాలు దాదాపుగా తగ్గాయి. సమయపాలనతో రైళ్లు నడుస్తున్నాయి. నిర్వహణ ఖర్చులు తగ్గుతున్నాయి.

విజయవాడకు కవచ్ అవసరం!

దేశంలోనే రెండో అతిపెద్ద రైల్వే జంక్షన్ విజయవాడ మీదుగా రోజూ ప్రయాణికులు, సరకు రవాణాకు 450 రైళ్లు తిరుగుతుంటాయి. ఈ ప్రాంతంలో మెయిన్‌లైన్ నౌపాడ వరకు ఉంది. విజయవాడ-విశాఖపట్నం, విజయవాడ-చెన్నై, విజయవాడ-బెంగళూరు, విజయవాడ- తిరుపతి, విజయవాడ-గూడూరు, విజయవాడ-కాజీపేట సెక్షన్ల మధ్య రైళ్లు కిటకిటలాడుతుంటాయి. విజయవాడ మీదుగా ముంబాయి, ఢిల్లీ, పాట్నా, ఒరిస్సా, పశ్చిమబెంగాల్ ప్రాంతాలకు రాకపోకలు సాగిస్తున్నాయి. తీవ్రరద్దీ కూడలి విజయవాడ డివిజన్‌లో భవిష్యత్తు ఉపద్రవాలను నివారించాలంటే కవచ్ వంటి వ్యవస్థ అవసరం.

---

22 నుంచి ఫల, పుష్ప ప్రదర్శన

లబ్బీపేట, నవంబరు 14(ఆంధ్రజ్యోతి): రోజ్ సొసైటీ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ ఆధ్వర్యంలో విజయవాడ నగరపాలక సంస్థ, అర్బన్ గ్రీనరీ, ఉద్యానవన శాఖ సహకారంతో ఈనెల 22 నుంచి 25వ తేదీ వరకు పిన్నమనేని పాలీక్లినిక్ రోడ్డులోని సిద్ధార్థ హోట ల్ మేనేజ్‌మెంట్ కళాశాల మైదానంలో ఫల, పుష్ప ప్రదర్శన-2024 నిర్వహిస్తున్నట్లు సంస్థ అధ్యక్షురాలు ఎస్.ఉషారాణి, కార్య దర్శి జి.లక్ష్మి తెలిపారు. గురువారం టిక్కిల్ రోడ్డులోని రోజ్ సొసై టీ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ మాజీ అధ్యక్షురాలు ఎ.వి.సీతామహాలక్ష్మి నివాసంలో ప్రదర్శనా పోస్టర్‌ను వారు ఆవిష్కరించారు. రాష్ట్రం లోని వివిధ ప్రాంతాల నుంచి చేమంతులు, గులాబీలతో పాటు దేశీయ, అంతర్జాతీయ పూలమొక్కలు, పలు రకాల పండ్ల మొక్కలు, గార్డెన్ అలంకరణ వస్తువులు, పరికరాలు, పూల కుండీలు, ఆర్గానిక్ ఎరువులు, ఆర్గానిక్ ఆహార పదార్థాలు ఈ ప్రదర్శనలో అందుబాటులో ఉంటాయని తెలిపారు. ఈ ప్రదర్శనలో 95 స్టాల్స్‌కు పైగా ఏర్పాటు చేస్తున్నామని అందులో రైతుల స్టాల్స్ కూడా ఉంటాయని తెలిపారు. పర్యావరణ పరిరక్షణపై విద్యార్థుల్లో అవగాహన కల్పించేందుకు ఈ ప్రదర్శనలో నాలుగు రోజులు పలు పాఠశాలల విద్యార్థులతో సాంస్కృతిక కార్యక్రమాలు, పలు రకాల పోటీలు నిర్వహిస్తామన్నారు. ఇక్కడకు వచ్చే సందర్శకులకు కొన్ని రకాల విత్తనాలు, మొక్కల నారు ఉచితంగా అందజేస్తామని తెలిపారు.


ప్రదర్శనా పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న రోజ్ సొసైటీ సభ్యులు

తిరుమలలో గతంలో అపచారాలు: మంత్రి కొల్లు

తిరుమల, నవంబరు 14(ఆంధ్రజ్యోతి): తిరుమలలో గతంలో కొన్ని అపచారాలు జరిగాయని మంత్రి కొల్లు రవీంద్ర అన్నారు. తిరుమలలో గురువారం తిరుప్పావడ సేవలో పాల్గొని శ్రీవారిని దర్శించుకున్న ఆయన ఆలయం ముందు మీడియాతో మాట్లాడారు. వైసీపీ ప్రభుత్వ హయాంలో శ్రీవారి ప్రసాదాలు ఎలా ఉండేవో అందరం చూశామని, ఇప్పుడు ప్రసాదం తీసుకుంటే ఆత్మసంతృప్తి కలుగుతోందన్నారు. తిరుమల పవిత్రతను కాపాడేందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు చాలా మార్పులు చేశారన్నారు. రాష్ట్రంలో సంక్షేమ కార్యక్రమాలు సక్రమంగా అమలు కావాలని, ముఖ్యంగా యువతకు మంచి ఉపాధి అవకాశాలు వచ్చేలా ఆశీస్సులు ఇవ్వాలని శ్రీవారిని వేడుకున్నానని రవీంద్ర తెలిపారు.


ఆలయం వెలుపల కొల్లు రవీంద్ర

24న ఎన్టీఆర్ సినీ వజ్రోత్సవం

ధర్నాచౌక్, నవంబర్ 14 (ఆంధ్రజ్యోతి): ఎన్టీఆర్ సినీ వజ్రోత్సవ వేడుకలు ఈనెల 24న విజయవాడలో నిర్వహించనున్నట్లు ఎన్టీఆర్ శత జయంతి ఉత్సవ కమిటీ చైర్మన్ తొండెపు దశరథ జనార్దన్ తెలిపారు. గాంధీనగర్‌లోని తెలుగు ఫిలిం చాంబర్ హాల్‌లో గురువారం నిర్వహించిన కమిటీ నేతల సమావేశంలో ఆయన మాట్లాడారు. వజ్రోత్సవ వేడుకల్లో దేశవ్యాప్తంగా పలు భాషల ప్రముఖ నట దిగ్గజాలు పాల్గొంటారన్నారు. విజయవాడలో ఎన్టీఆర్ స్మారక ఉద్యానవనాన్ని ఏర్పాటు చేసేందుకు తెలుగు సినీ ముఖ్యులతో పాటు సీఎం చంద్రబాబు ఆసక్తితో ఉన్నారన్నారు. నగరంలోనూ రామోజీ ఫిలింసిటీ లాంటి స్టూడియో ఏర్పాటుకు సహకారం అందిస్తామన్నారు. సినీ పరిశ్రమ ఎదుర్కొంటున్న సమస్యలు పరిష్కరించేందుకు చంద్రబాబు సానుకూలంగా ఉన్నారన్నారు. వేదికపై అనాటి సినీ ప్రముఖులను సన్మానిస్తామన్నారు. పాలేపు రామారావు, నవరంగ్ థియేటర్ అధినేత భూపాల్ ప్రసాద్, ఉర్వశీ థియేటర్ అధినేత విశ్వనాథ్, ముత్తవరపు శ్రీనివాసులు, రాంగోపాల్ రామచంద్రరావు, శక్తి పిక్చర్ రమేష్, తెలుగు ఫిలిం చాంబర్ సహ కార్యదర్శి శివ, విశ్వేశ్వరరావు, కృష్ణ పాల్గొన్నారు.

సంయమనం పాటించండి

» లయోల కళాశాల యాజమాన్యం నిర్ణయం వెలువరించే వరకు ఆగండి

» వాకర్స్‌తో సమావేశంలో సీపీ ఎస్వీ రాజశేఖరబాబు

విజయవాడ, నవంబరు 14(ఆంధ్రజ్యోతి): 'ఆంధ్రా లయోలా కళాశాల యాజమాన్యం నిర్ణయాన్ని వెలువరించేవరకు సంయమనం పాటించండి. కళాశాల గేట్లను తోసుకుంటూ వెళ్లడం, యాజమాన్యం పట్ల అనుచితంగా వ్యవహరించడం మంచి పద్ధతి కాదు. యాజమాన్యంపై సామాజిక మాధ్యమాల్లో ద్వేషపూరిత పోస్టింగ్‌లు ఆపండి.' అని వాకర్స్‌కు పోలీసు కమిషనర్ ఎస్వీ రాజశేఖరబాబు సూచించారు. లయోలా కళాశాల, వాకర్స్ అసోసియేషన్ సభ్యుల మధ్య కొద్దిరోజులుగా వివాదం జరుగుతున్న నేపథ్యంలో గురువారం కమిషనరేట్‌లోని సమావేశమందిరంలో కళాశాల యాజమాన్యం, వాకర్స్ అసోసియేషన్ సభ్యులతో సీపీ సమావేశం నిర్వహించారు. ప్రస్తుతం జరుగుతున్న పరిణామాలు శ్రేయస్కరం కాదని ఇరువర్గాలకు సూచించారు. సమస్యకు త్వరలో పరిష్కారం వస్తుందని సీపీ అన్నారు.

నేడు జాబ్‌మేళా

కృష్ణలంక, నవంబరు 14 (ఆంధ్రజ్యోతి): ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ(ఏపీఎస్ఎస్‌డీసీ), జిల్లా ఉపాధి కల్పన శాఖ, డీఆర్‌డీఏ- సీడాప్ అధ్వర్యంలో జిల్లాలోని నిరుద్యోగ యువత కోసం శుక్రవారం జాబ్‌మేళా నిర్వహిస్తున్నట్లు జిల్లా ఉపాధి కల్పన అధికారి డి.విక్టర్‌బాబు, జిల్లా నైపుణ్యాభివృద్ధి అధికారి ఎస్.శ్రీనివాసరావు గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. నగరంలోని మహాత్మాగాంధీ రోడ్డు, లబ్బీపేట జోయలుక్కాస్ జ్యుయలరీ, వివంత హోటల్ పక్కన జోయలుక్కాస్ జ్యుయలరీ సంస్థలో పనిచేయడానికి సేల్స్ ఎగ్జిక్యూటివ్, సేల్స్ ట్రైనీలకు ఇంటర్వ్యూలు నిర్వహిస్తున్నట్లు వారు తెలిపారు. డిప్లొమా, డిగ్రీ పూర్తిచేసి 18 నుంచి 25 ఏళ్ల లోపున్న వారు అర్హులని తెలిపారు. ఎంపికైన వారికి మంచి వేతనం ఇస్తారని తెలిపారు. ఆసక్తి, అర్హతలు ఉన్న అభ్యర్థులు ముందుగా హెచ్ టీటీపీఎస్://టిన్యూర్ఎల్. కామ్/జాబ్‌మేళా-నైపుణ్యం లింక్ నందు తమ పూర్తి వివరాలతో రిజిస్టర్ అయి జాబ్‌మేళాకు రెజ్యూమ్‌లతో లేదా బయోడేటా ఫామ్‌లతో పాటు ఆధార్, సర్టిఫికెట్ల జిరాక్సు కాపీలతో రావాలని, మరిన్ని వివరాలకు 0866-2491916, 89787 77585లకు ఫోన్‌చేసి సంప్రదించాలని సూచించారు.

బ్రాయిలర్ ధరలు



అమరావతి	(రూ.లలో)
బ్రాయిలర్ బర్డ్	115,124, 135
చికెన్ విత్ స్కిన్	216
చికెన్ స్కిన్‌లెస్	226

నెక్ కోడిగుడ్డు ధర (100)

విజయవాడ జోన్ రైతు ధర రూ.540

జాతీయ స్థాయి కబడ్డీ పోటీలకు నమ్రత

కూచిపూడి, నవంబరు 14 (ఆంధ్రజ్యోతి): జాతీయ స్థాయి కబడ్డీ పోటీలకు కోసూరు జడ్పీ పాఠశాల విద్యార్థిని సిహెచ్.నమ్రత ఎంపికైనట్లు పాఠశాల పీడీ చందు తెలిపారు. డిసెంబర్ నెలలో మహారాష్ట్రలో జరిగే జాతీయ స్థాయి కబడ్డీ పోటీల్లో నమ్రత పాల్గొంటుందన్నారు. విద్యార్థిని నమ్రతకు హెచ్‌ఎం బి.నాగమణి, పాఠశాల ఉపాధ్యాయ బృందం అభినందనలు తెలిపారు.



ఎంపికైన విద్యార్థినితో పిడి,నాగమణి

ఎన్టీఆర్ స్టేడియం కమిటీ ఎన్నిక 23న

గుడివాడ, నవంబరు 14 (ఆంధ్రజ్యోతి) : ఎన్టీఆర్ స్టేడియం కమిటీ ఎన్నికలను ఈనెల 23వ తేదీన నిర్వహిస్తున్నట్లు ఆర్డీవో, స్టేడియం కమిటీ కార్యదర్శి జి.బాలసుబ్రహ్మణ్యం తెలిపారు. ఆర్డీవో తన కార్యాలయంలో ఎన్టీఆర్ స్టేడియం కమి టీ ఎన్నికల షెడ్యూల్‌ను విడుదల చేశారు. స్టేడియం కమిటీలో వైస్ ఛైర్మన్-1, సంయుక్త కార్యదర్శి-1, ఎగ్జిక్యూటివ్ సభ్యులు-12 మందికి ఎన్నికల ప్రక్రియ నిర్వహిస్తామన్నారు. 22వ తేదీన నామినేషన్ పత్రాల అందజేత, 23వ ఉదయం 9 గంటల నుంచి 12గంటల వరకు నామినేషన్‌ల స్వీకరణ, మధ్యాహ్నం 2గంటల నుంచి 3గంటల వరకు నామినేషన్ల ఉపసంహరణ, 3 గంటల నుంచి 4గంటల వరకు ఎన్నిక నిర్వహించడం జరుగుతుందన్నారు. అదే రోజు సాయంత్రం 4.15 గంటల నుంచి ఓట్లు లెక్కించి అనంతరం ఫలితాల విడుదల చేస్తామన్నారు. ఎన్నికల అధికారిగా స్టేడియం కమిటీ కార్యదర్శి, గుడివాడ ఆర్డీవో జి.బాలసుబ్రహ్మణ్యం, అసిస్టెంట్ ఎన్నికల అధికారిగా స్టేడియం కమిటీ కోశాధికారి, గుడివాడ తహసీల్దార్ వి.రామకోటేశ్వరరావు వ్యవహరిస్తారన్నారు.

మండల సర్వసభ్య సమావేశం

గుడివాడ రూరల్, నవంబరు 14 (ఆంధ్రజ్యోతి): ప్రభుత్వ పథకాలను ప్రజలకు అందించేందుకు అధికారులు కృషి చేయాలని ఎంపీపీ గద్దె పుష్పరాణి అన్నారు. మండల సర్వసభ్య సమావేశం గురువారం ఎంపీపీ అధ్యక్షతన జరిగింది. అన్ని శాఖల అధికారులు అభివృద్ధి పనులను సమన్వయంతో చేయాలన్నారు. విద్యుత్, వైద్యం, తాగునీటి సమస్యలపై ప్రత్యేక శ్రద్ధ తీసుకుని ప్రజలకు మౌలిక వసతులు కల్పించాలని కోరారు. అనంతరం శాఖల వారీగా సమీక్ష జరిపారు. జడ్పీటీసీ సభ్యుడు గోళ్ల రామకృష్ణ మాట్లాడుతూ గ్రామాల్లో జిల్లా పరిషత్, పంచాయతీ రహదారుల మరమ్మతులకు కృషి చేయాలని అధికారులను కోరారు. ఎంపీడీవో డి.వై.విష్ణుప్రసాద్, అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

కేన్సర్ పట్ల అప్రమత్తంగా ఉండాలి

గుడివాడ, నవంబరు14 (ఆంధ్రజ్యోతి) : ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రతి ఒక్కరి ఆరోగ్యం కోసం ఇంటింటి ఆరోగ్య పరీక్షలు నిర్వహిస్తున్నారని, ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని రాష్ట్ర గిడ్డంగుల సంస్థ ఛైర్మన్, మాజీ ఎమ్మెల్యే రావి వెంకటేశ్వరరావు కోరారు. ఆరో వార్డులోని అర్బన్ హెల్త్ సెంటర్‌లో కేన్సర్ పరీక్షల శిబిరాన్ని గురువారం ఆయన ప్రారంభించారు. మున్సిపల్ మాజీ ఛైర్మన్ యలవర్తి శ్రీనివాసరావు, మెడికల్ ఆఫీసర్ సుదర్శనబాబు, పాల్గొన్నారు.

గుడివాడ కాంగ్రెస్ ఇన్‌చార్జిగా శిష్టా

గుడివాడ, నవంబరు 14 (ఆంధ్రజ్యోతి) : గుడివాడ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జిగా శిష్టా దత్తాత్రేయులను నియమించారు. విజయవాడలోని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర కార్యాలయంలో ఈ మేరకు నియామక పత్రాలను అందుకున్నట్లు శిష్టా దత్తాత్రేయులు తెలిపారు.

పశుగణనకు సహకరించాలి

గుడివాడ రూరల్, నవంబరు 14 (ఆంధ్రజ్యోతి) : పశుగణన కార్యక్రమానికి పాడిరైతులు సహకరించాలని గుడ్లవల్లేరు పశుసంవర్థక శాఖ ఉప సంచాలకులు శ్రీనివాస్ అన్నారు. లింగవరం గ్రామంలో పశుసంవర్థకశాఖ ఉప సంచాలకులు 21వ పశుగణన కార్యక్రమాన్ని పరిశీలించారు. మండల పశువైద్యాధికారి డాక్టర్ ఉన్నం హనుమంతరావు, రైతులు, పశుసంవర్థకశాఖ సిబ్బంది పాల్గొన్నారు.

తెగుళ్ల నివారణపై రైతులకు అవగాహన

కూచిపూడి, నవంబరు 14 (ఆంధ్రజ్యోతి) : తెగుళ్ల నివారణ, అధిక దిగుబడుల సాధన అంశాలపై బాపట్ల వ్యవసాయ కళాశాల విద్యార్థులు, జిల్లా ప్రకృతి వ్యవసాయ నిపుణులు పేకేటి సీతారామిరెడ్డి సహకారంతో కాజలో రైతులకు అవగాహన కల్పించారు. విత్తన శుద్ధి, తెగుళ్ల నివారణ, ద్రవ, జీవామృతం తయారు, పిచికారీ తదితర అంశాలను రైతులకు వివరించారు. సీతారామిరెడ్డి, శ్రీధర్ రెడ్డి, పేకేటి పుష్పరాణి, మర్రివాడ పిచ్చిరెడ్డి, విద్యార్థులు మానస, శ్రీజ, జయశ్రీ, నిహారిక పాల్గొన్నారు.

పంచాయతీల అభివృద్ధి ప్రణాళికపై శిక్షణ

నందివాడ, నవంబరు 14 (ఆంధ్రజ్యోతి) : గ్రామ పంచాయతీల అభివృద్ధి ప్రణాళికలపై శిశు సంక్షేమ శాఖ కార్యాలయంలో గురువారం సర్పంచ్‌లకు, కార్యదర్శులకు, ఎంపీటీసీ సభ్యులకు శిక్షణ నిర్వహించారు. ఎంపీడీవో మల్లేశ్వరి తెలిపారు. పంచాయతీలకు ప్రభుత్వం ద్వారా వచ్చే గ్రాంటుతో గ్రామాల్లో ఏయే పనులు చేయాలి, ఎలా ఖర్చు చేసుకోవాలి అనే అంశాలపై చర్చించి ప్రణాళిక రూపొందించుకోవటమే ఈశిక్షణ ముఖ్యఉద్దేశమన్నారు. పంచాయతీ విస్తరణాధికారి మీరా మీర్జా బాషా ఎంఈవో-2 డేవిడ్ రత్నరాజు, ఏవో కోటేశ్వరరావు, పంచాయతీ కార్యదర్శులు, సర్పంచ్‌లు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

జాతీయ స్కేటింగ్ పోటీలకు విద్యార్థి ఎంపిక

పామర్రు,నవంబరు 14 (ఆంధ్రజ్యోతి) : విశాఖలో జరిగిన రోలర్ స్కేటింగ్ పోటీల్లో జుఝవరం పాఠశాల హెచ్‌ఎం స్వర్ణ వాహిని, ప్రముఖ గుండె వైద్యుడు డాక్టర్ అరుణ్‌కుమార్ దంపతుల కుమారుడు డానిష్ సమర్ కుమార్ ప్రతిభ చూపి జాతీయ స్కేటింగ్ పోటీలకు ఎంపికయ్యాడు. శిక్షణ ఇచ్చిన కోచ్ నాగసేన్‌ను, విద్యార్థి డానిష్ సమర్ కుమార్‌ను పలువురు ప్రముఖులు అభినందించారు.

శివాలయంలో ప్రత్యేక పూజలు

పెదపారుపూడి, నవంబరు 14 (ఆంధ్రజ్యోతి): గౌడ సంక్షేమ కార్పొరేషన్ ఛైర్మన్ వీరంకి వెంకట గురుమూర్తి గురువారం భూషణగుళ్ల గ్రామ శివాలయంలో ప్రత్యేకపూజలు నిర్వహించారు. నీటి సంఘం మాజీ అధ్యక్షులు కొల్లి రమణ కుమార్, ఆలయ కమిటీ ఛైర్మన్ మండవ రామకోటేశ్వరరావు, సభ్యులు కోడే నాగేశ్వరరావు, కొల్లి దుర్గా ప్రసాద్, సూరపనేని శ్రీలక్ష్మి, టీడీపీ నాయకులు సంపంగి శ్రీకాంత్, చలసాని నవీన్ చౌదరి, కె.నాగరాజు, కాక రమేష్, జనసేన నాయకులు పోలిశెట్టి నాగ సురేష్ తదితరులు పాల్గొన్నారు.

పశువులను రహదారులపై వదిలితే కఠిన చర్యలు

గుడివాడ, నవంబరు14 (ఆంధ్రజ్యోతి) : పశువులను రహదారులపై వదిలితే కఠిన చర్యలు తప్పవని మున్సిపల్ కమిషనర్ బి.శ్రీనివాసరావు హెచ్చరించారు. పలు వార్డుల్లో పారిశుధ్య పనుల నిర్వహణను ఆయన పరిశీలించారు. పశువులు రోడ్లపై కనిపిస్తే మున్సిపాల్టీ ఆధ్వర్యంలో పట్టి బంధించి ఊరికి దూరంగా తరలిస్తామని హెచ్చరించారు. శానిటరీ ఇన్స్‌పెక్టర్లు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

సమయపాలనతో ఎన్ని పనులైనా సాధ్యమే

గుడివాడ, నవంబరు14(ఆంధ్రజ్యోతి) : సమయపాలన, పని మీద శ్రద్ధ, నిబద్ధత ఉంటే ఒకే రోజులో ఎన్ని పనులైనా విజయవంతంగా పూర్తి చేయవచ్చునని భావకవి, రచయిత, టాక్ షో ప్రయోక్త, కౌముది అంతర్జాల పత్రికా సంపా దకులు కిరణ్ ప్రభ అన్నారు. ఉపద్రష్ట వారి ధర్మసత్రంలో పట్టణ బుక్ క్లబ్, ఉపద్రష్ట ఫౌండేషన్ సంయుక్త ఆధ్వర్యంలో శ్రోతల ఇష్టాగోష్టి కార్యక్రమాన్ని నిర్వహించారు. అతిథికిరణ్‌ప్రభను ఘనంగా సత్కరించారు. ఉపద్రష్ట చారిటబుల్ ట్రస్ట్ నిర్వాహకులు ఉపద్రష్ట రామస్వామి శాస్త్రి, సాహితీ మిత్రుల సంస్థ నిర్వాహకులు వసుధ బసవేశ్వరరావు, వివిధ సాహితీ, సాంస్కృతిక, నాటక, కళా సంస్థల ప్రతినిధులు పాల్గొన్నారు.

బందరు కాల్వలో దూకిన వృద్ధుడు

తోట్లవల్లూరు, నవంబరు 14 (ఆంధ్రజ్యోతి) : బొడ్డపాడుకు చెందిన మెకా స్టీవెన్(63) గురువారం స్థానిక బందరు కాల్వలో దూకాడు. వెల్డింగ్ పనిచేసుకుని జీవించే స్టీవెన్‌కు ఇటీవల కంటి ఆపరేషన్ చేయించుకోగా వికటించి చీముపట్టింది. ఆ బాధతో మద్యం తాగి కాలువలోకి దూకినట్టు గ్రామస్తులు తెలిపారు. ఎస్సై అర్జునరాజు బొడ్డపాడు వెళ్లి వివరాలు సేకరించి గాలింపు చర్యలు చేపట్టారు.

రెవెన్యూ అధికారులపై చర్యలు తీసుకోవాలి

పమిడిముక్కల, నవంబరు 14 (ఆంధ్రజ్యోతి) : గోపువానిపాలెం గ్రామంలో వల్లభుని, పట్టాభిరాముని చెరువుల భూములను పది మంది రైతుల పేర్లతో ఎల్‌పీ నంబర్లు కేటాయించిన సర్వేయర్లు, రెవెన్యూ అధికారుల పై చర్యలు తీసుకోవాలని సామాజిక కార్యకర్త జంపాన శ్రీనివాసగౌడ్ కోరారు. సర్వే నంబరు 30లో 9ఎకరాల 88 సెంట్లు, వల్లభుని చెరువు సర్వేనంబరు 93లో 4-44 ఎక రాలు పట్టాభి రాముడు చెరువు ఇప్పటికి రెవెన్యూ రికార్డులలో ఫెయిర్ ల్యాండ్ రిజిష్టరు, ఆర్‌ఎస్‌ఆర్ దాఖలా వల్లభుని చెరువు, పట్టాభిరాముడు చెరువులుగా పొందు పర్చగా, దీనికి సంబంధించి లోకాయుక్త కోర్టులో విచారణలో ఉన్నాయన్నారు. గోపువాని పాలెంలో జరిగిన గ్రామసభలో శ్రీనివాసగౌడ్ ఈ మేరకు ఫిర్యాదు చేశారు.



గుడివాడలో..



పామర్రులో..



గుడ్లవల్లేరులో..

ఘనంగా బాలల దినోత్సవం

● జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు ప్రారంభం

గుడివాడ, నవంబరు 14 (ఆంధ్రజ్యోతి) : షాగులాబ్‌చంద్ ప్రథమశ్రేణి శాఖా గ్రంథాలయంలో 57వ గ్రంథాలయ వారోత్సవాలను మున్సిపల్ మేనేజర్ శ్రీనివాసరావు, కీర్తికుమార్ గురువారం ప్రారంభించారు. చిన్నారులు నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు, విచిత్ర వేషధారణ ఆకట్టుకున్నాయి. గ్రంథాలయ అధికారి బీరం వెంకటరమణ, తెలుగు భాషా వికాస సమితి సమన్వయ కర్త డి.ఆర్.బి ప్రసాద్ పాల్గొన్నారు. రాజేంద్రనగర్ శాఖ గ్రంథాలయంలో బాలల దినోత్సవం సందర్భంగా నెహ్రూ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళ్ళులర్పించారు. గ్రంథాలయ అధికారి పి.శాంతి, టిడిపి నాయకులు టి.సుబ్బారావు, జి.వినోద్‌కుమార్, రెడ్డి షణ్ముఖ్, సభ్యులు ఎ.వెంకటేశ్వరరావు, సిబ్బంది పాల్గొన్నారు.సిద్ధార్థ ఇంగ్లీషు మీడియం పాఠశాలలో బాలల దినోత్సవాన్ని గురువారం ఘనంగా నిర్వహించారు. పాఠశాల డైరెక్టర్ విజయకుమార్, ప్రిన్సిపాల్ సుజాత పర్యవేక్షించారు. మాంటిస్సోరి ఇంగ్లీషు మీడియం ప్రైమరీ పాఠశాలలో బాలల దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. విద్యార్థులు విచిత్రవేషధారణ అలరించింది. మహిళా సంఘం అధ్యక్షులు లక్ష్మీ, కోశాధి కారి కె.ఝూన్సీలక్ష్మీ, పాఠశాల కరస్పాండెంట్ పి.వి రమాదేవి, పాఠశాల ప్రధానో పాధ్యాయులు వై.ఎస్.రామారావు, పాల్గొన్నారు.

కూచిపూడి : గ్రంథాలయ వారోత్సవాలను పురస్కరించుకుని మొవ్వ శాఖా గ్రంథాలయంలో నిర్వహించిన చిన్నారుల విచిత్ర వేషధారణలు ఆకట్టుకున్నాయి. మొవ్వ గ్రామ సర్పంచ్ తూము పూర్ణచంద్రరావు జాతీయ జెండాను ఆవిష్కరించారు. చిన్నారులు ఉత్సాహంగా వేడుకల్లో పాల్గొన్నారు. లైబ్రేరియన్ టి.కృష్ణకుమారి ఆధ్వర్యంలో రిగాయి. మండవ కోటేశ్వరరావు, తాతినేని పూర్ణచంద్రరావు, బ్రహ్మేశ్వరరావు, అంగన్‌వాడీలు, చిన్నారులు పాల్గొన్నారు.

నందివాడ : గ్రంథాలయ వారోత్సవాలు నందివాడ, తమిరిశ, రుద్రపాక గ్రామాల్లో గురువారం ప్రారంభమయ్యాయి. రుద్రపాక గ్రంథాలయ అధికార ఉప్పాడ శివకుమార్ రెడ్డి ఆధ్వర్యంలో జవహర్ లాల్ నెహ్రూ జయంతి సందర్భంగా బాలల దినోత్సవం, గ్రంథాలయ వారోత్సవాలు నిర్వహించారు. గ్రామ సర్పంచ్ జంగం రాజు పాల్గొన్నారు. నాగభూషణం, జగన్మోహనరావు, గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు. తుమ్మలపల్లిలో జరిగిన బాలల దినోత్సవంలో గ్రామ సర్పంచ్ సింగాల రాధాకృష్ణ పాల్గొని సందేశమిచ్చారు. విద్యార్థులకు ఆటల పోటీలు నిర్వహించి బహుమతులు అందజేశారు. గ్రామ మాజీ సర్పంచ్ గూడపాటి వెంకటేశ్వరరావు, రత్న ప్రసాద్, శివ ప్రసాద్ పాల్గొన్నారు.

పామర్రు : జాతీయ గ్రంథాలయ వారోత్సవాలను పామర్రు జడ్పీ ఉన్నత పాఠశాల సైన్సు ఉపాధ్యాయురాలు సామ్రాజ్యం గ్రంథాలయాధికారిణి ఝూన్సీరాణితో కలిసి ప్రారంభించారు. అప్పికట్ల కుమార్ కాలేబ్ తదితరులు పాల్గొన్నారు. జమీగొల్వేపల్లి గ్రంథాలయంలో వారోత్సవాలను గ్రామ సర్పంచ్ రాయవరపు శాంతకుమారి ప్రారంభించారు. గ్రంథాలయాధికారి సురేష్, మహిళ మండలి అధ్యక్షురాలు గుమ్మడి ఉషాదేవి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు. ఎలకుర్రు కేడీబీ ట్రస్టులో, స్థానిక ఏఎస్ఎం పాఠశాలలో బాలల దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. కేడీబీ ట్రస్టు కార్యదర్శి కాశీనాధుని నాగేశ్వరరావు , ఎఎస్‌ఎం ప్రిన్సిపాల్ పూర్ణరెడ్డి విద్యార్థులకు సందేశం ఇచ్చారు. చిన్నారుల సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. జడ్పీ హైస్కూల్లో హెచ్‌ఎం ఆలపాటి ఇందిర ఆధ్వర్యంలో బాలల దినోత్సవం జరిపారు. నిడుమోలు యూనియన్ బ్యాంక్ మేనేజరు వినయ తేజ కేడీబీ ట్రస్టులో పిల్లలకు బహుమతులు అందజేశారు. జుజ్జువరం ఉషోదయ పాఠశాలలో ప్రిన్సిపాల్ ఎండి రఫీ ఆధ్వర్యంలో నెహ్రూ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు.కనుమూరు, భానుపూడి, నిమ్మకూరు పాఠశాల్లో నెహ్రూ జయంతి ఘనంగా నిర్వహించారు. మాజీ ఎమ్మెల్యే డీవైదాస్ కార్యాలయంలో గురువారం జరిగిన నెహ్రూ జయంతి వేడుకల్లో డీసీసీ అధ్యక్షుడు గొల్లు కృష్ణ, డీవైదాస్‌లు నెహ్రూ చిత్రపటానికి నివాళులర్పించారు.

పెదపారుపూడి: పెదపారుపూడిలో గ్రంథాలయ వారోత్సవాలను గ్రామసర్పంచ్ చప్పిడి సమీర జాతీయ పతాకం ఎగురవేసి ప్రారంభించారు. విశ్రాంత ప్రధానోపాధ్యాయులు డి.భాస్కరరావు, గ్రామ పెద్దలు అంకినీడు, ఉపాధ్యాయులు నాగ ప్రసాద్, పాఠకులు, పాల్గొన్నారు.

పమిడిముక్కల : పమిడిముక్కల శాఖ గ్రంథాలయంలో గురువారం 57వ జాతీయ గ్రంథాలయ వారోత్స వాలు నిర్వహించారు. జడ్పీస్కూల్ హెచ్‌ఎం కేశవనారాయణ ముఖ్య అతిథిగా హాజరై భారత మాజీ ప్రధాని జవహర్‌లాల్ నెహ్రూ చిత్ర పటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. గ్రంథాలయ అధికారి సాలర్ షరీఫ్ బాలలకు వివిధ పోటీలు నిర్వహించారు.



మొవ్వలో..



గుడివాడలో..

సమస్యల పరిష్కారం కోరుతూ సీపీఎం ధర్నా

కూచిపూడి, నవంబరు 14 (ఆంధ్రజ్యోతి): ప్రజా సమస్యలను పరిష్కరించాలని కోరుతూ మొవ్వ మండల సీపీఎం ఆధ్వర్యంలో గురువారం మొవ్వ తహసీల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. రహదారుల్లో గుంటలు పూడ్చాలని, కౌలు రైతులకు గుర్తింపు కార్డులు మంజూరు చేసి వారికి బ్యాంక్ రుణాలు అందే విధంగా చర్యలు చేపట్టాలన్నారు. మహిళలు, చిన్నారులపై జరుగుతున్న అఘాయిత్యాలు అరికట్టాలని, మద్యం బెల్టుషాపులను నియంత్రించాలని, నివాస గృహాల మధ్య ఏర్పాటు చేసిన మద్యం షాపులను తొలగించాలని, పోలవరం ప్రాజెక్టు నిర్మాణం త్వరగా పూర్తి చేయాలని, నిత్యావసరాల ధరలు తగ్గించాలని డిమాండ్ చేశారు. శీలం నారాయణరావు, మద్దుల బసవయ్య, చేబ్రోలు బసవ పూర్ణ, రాజశేఖర్, కరుణాకర్ రావు, వెంకటాద్రి, లాజర్, జాన్ పాల్గొన్నారు. అనంతరం తహసీల్దార్ మస్తాన్‌కు వినతిపత్రం అందజేశారు.

గుడివాడ : సమస్యల పరిష్కారం కోరుతూ ఆర్‌డివో కార్యాలయం వద్ద సీపీఎం ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. సీపీఎం పట్టణ కార్యదర్శి ఆర్‌సిపి రెడ్డి ఆధ్వర్యంలో ఆర్డీవో జి.బాలసుబ్రహ్మణ్యంకు వినతిపత్రం అందజేశారు. ఎస్‌ఎఫ్‌ఐ జిల్లా కార్యదర్శి సమరం, ఐద్వా కార్యదర్శి పి.రజిని, బిల్డింగ్ వర్కర్స్ యూనియన్ పట్టణ కార్యదర్శి ఆర్.కొండ, నాయకులు జి.ఎన్.ఎస్ కుమారి, వి.సుధాకర్, సమీర్, సురేంద్ర, సుబ్బారావు, బోసు, కె.వెంకటేశ్వరరావు, టి.అప్పలనాయుడు, యేషయ్య పాల్గొన్నారు.

పామర్రు: సీపీఎం డివిజన్ కార్యదర్శి ఒడుగు గంగాధర్ ప్రసాద్ ఆధ్వర్యంలో తహసీల్దార్ కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించారు. పెదబాబు, ఇంటి రాజు, చాట్ల శ్రీనివాసరావు, రాంబాబు, మురళి, ముళ్లపూడి విల్సన్, రామస్వామి తదితరులు పాల్గొన్నారు.

తోట్లవల్లూరు : ప్రజలపై ధరల భారాన్ని తగ్గించేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని కోరుతూ మండల సీపీఎం నాయకులు గురువారం తహసీల్దార్ ఎం కుసుమకుమారికి వినతి పత్రం అందించారు. సీపీఎం నాయకులు కె కొండలబాబు, జె ఏసేబు, అంబటి శ్రీను, ఈ డేవిడ్‌రాజు, మరియమ్మ పాల్గొన్నారు.

రావికి సత్కారం

గుడ్లవల్లేరు, నవంబరు 14 (ఆంధ్రజ్యోతి) : రాష్ట్ర వేర్ హౌసింగ్ కార్పొరేషన్ ఛైర్మన్‌గా నియమితులైన రావి వెంకటేశ్వరరావును మండల టీడీపీ నాయకులు గురువారం రాత్రి సన్మానించారు. మండల టీడీపీ అధ్యక్షుడు కొసరాజు బాపయ్య చౌదరిని ఆయన మర్యాద పూర్వకంగా కలుసుకున్నారు. జంగం మోహనరావు, అడుసుమిల్లి రామ్మోహనరావు, బెల్లంకొండ ఏడుకొండలు, మరీదు నాగలక్ష్మి, తెల్లాకుల నాగలక్ష్మి, కొడాలి రామరాజు, శేరిదగ్గుమిల్లి సర్పంచ్ జన్ను లక్ష్మీరాణి, పెన్నేరు రమేష్,కానూరి సత్తిబాబు, జనసేన మండల పార్టీ అధ్యక్షుడు తోట చిన్నారి, అల్లూరి వాసు, రామారావు, తోటమల్లి, ఈడే మోహన్, చాపరాల బాలాజీ, వల్లభనేని వెంకట సుబ్బారావు చౌదరి,పల్లెం నరసింహారావు, పోలవరపు వెంకటరావు, చిట్టిబొమ్మ నరసింహారావు, బెజవాడ కిషోర్, బొర్రా నాగేశ్వరరావు, ధనకోటేశ్వరరావు, రాజు పాల్గొన్నారు.



రావిని సన్మానించిన టీడీపీ నేతలు

జాతీయ స్థాయి హాకీ పోటీలకు వీరబాబు ఎంపిక

పమిడిముక్కల, నవంబరు 14 (ఆంధ్రజ్యోతి) : జాతీయ స్థాయి హాకీ పోటీలకు పమిడిముక్కల జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థి గుర్రం లోకి వీరబాబు ఎంపికయ్యారు. పాఠశాల ప్రధానోపాధ్యాయుడు, వ్యాయామ ఉపాధ్యాయుడు ఈవీ నారాయణ, ఎస్‌ఎంసీ ఆధ్వర్యంలో వీరబాబు తలితండ్రులు గురానాథం, నాగలక్ష్మిలను ఎంఈవో ఎస్. శ్రీనివాసరావు, హాకీక్లబ్ సెక్రటరీ ఇవటూరి సురేశ్ బాబు సన్మానించారు. ఎంఎస్‌సి సెక్రటరీ రావూరి సుకన్య, స్టాఫ్ సెక్రటరీ అరుణ, హాకీ క్లబ్ అధ్యక్షుడు ఆంజనేయులు తదితరులు వీరబాబును అభినందించారు.



వీరబాబు తల్లిదండ్రులకు సత్కారం



దంపతులను సత్కరిస్తున్న అర్చకులు

కొండాలమ్మను దర్శించుకున్న కొసరాజు

గుడ్లవల్లేరు, నవంబరు 14 (ఆంధ్రజ్యోతి) : వేమవరం కొండాలమ్మ అమ్మవారిని మండల టీడీపీ అధ్యక్షుడు కొసరాజు బాపయ్య చౌదరి కుటుంబ సమేతంగా దర్శించుకొన్నారు. ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ సంప్రదాయం ప్రకారం బాపయ్య చౌదరిని సత్కరించి అమ్మవారి చిత్రపటాన్ని ఆలయ అర్చక స్వామి శివ సంతోష్ శర్మ అందజేశారు.

18 నుంచి సీపీఐ ఆందోళనలు

గుడివాడ, నవంబరు14(ఆంధ్రజ్యోతి) : పేదలకు ఇళ్ళస్థలాలు, ఇళ్ళ నిర్మాణాల కోసం సిపిఐ ఆధ్వర్యంలో ఈ నెల 18వ తేదీ నుండి రాష్ట్రవ్యాప్తంగా అన్ని గ్రామ, వార్డు సచివాలయాల వద్ద ఆందోళన కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్లు సిపిఐ గుడివాడ నియోజకవర్గ కార్యదర్శి గూడపాటి ప్రకాష్‌బాబు అన్నారు. గురువారం స్థానిక ఏలూరురోడ్డులోని సిపిఐ కార్యాలయంలో సిపిఐ, బికెఎంయుల ఆధ్వర్యంలో ఈ నెల 18న జరిగే ఆందోళన కార్యక్రమం గోడపత్రికలు, కరపత్రాలను విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ సహాయకార్యదర్శి చింతలూరి సత్యనారాయణ, ఏఐటియుసి నాయకులు పి.రంగారావు, సభ్యులు వెంకన్న, సుధాకర్ పాల్గొన్నారు.

విజేతలకు బహుమతులు

గుడ్లవల్లేరు, నవంబరు 14 (ఆంధ్రజ్యోతి) : ఎ.ఎ.ఎన్.ఎం అండ్ వి.వి.ఆర్.ఎస్.ఆర్ హైస్కూల్‌లో పోటీల్లో విజేతలకు స్త్రీ శిసు సంక్షేమ అభివృద్ధి శాఖ విశ్రాంత అదనపు సంచాలకులు రావూరి లక్ష్మీ అన్నపూర్ణ బహుమతి ప్రదానం చేశారు. లయన్స్ క్లబ్ ఆఫ్ గుడ్లవల్లేరు ఆధ్వర్యంలో వెల్ బేబి షో నిర్వహించారు. న్యాయనిర్ణేతలుగా డాక్టర్ ఎ.శ్రీధర్ రెడ్డి, గుత్తా శ్రీశ్రావ్య వ్యవహరించగా, స్పాన్సర్స్‌గా యలమంచిలి సుష్మ(ఆస్ట్రేలియా), యలమంచిలి రాహుల్ కుమార్ (యుఎస్‌ఏ) వ్యవహరించారు.



పూజలు చేస్తున్న భక్తులు

కార్తీక వన సమారాధన

తోట్లవల్లూరు, నవంబరు 14 (ఆంధ్రజ్యోతి) : దేవరపల్లి శివారు పాములపాటివారిపాలెం కోదండ రామాలయం వద్ద గురువారం కార్తీక వన సమారాధన సందడిగా జరిగింది. శిరిసేని రాజశేఖరరెడ్డి, సాయి కీర్తన దంపతులు సీతారాముల విగ్రహాలను ఉసిరిచెట్టు వద్ద పెట్టి పూజలో కూర్చున్నారు. వన భోజనాలు చేశారు.



ఎస్‌ఆర్ జీఈసీ విద్యార్థినులతో కళాశాల సిబ్బంది

అథ్లెటిక్స్ ఎస్‌ఆర్‌జీఈసీ విద్యార్థినుల ప్రతిభ

గుడ్లవల్లేరు, నవంబరు 14 (ఆంధ్రజ్యోతి) : జేఎన్‌టీయూ అంతర్ కళాశాలల పోటీల్లో జీఈసీ విద్యార్థులు చాంపియన్ షిప్ సాధించారని కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ బుర్రా కరుణ కుమార్ తెలిపారు. ఆదిత్యా ఇంజనీరింగ్ కళాశాల సూరంపాలెం వేదికగా నిర్వహించిన అథ్లెటిక్స్‌లో మహిళా విభాగంలో ఓవరాల్ చాంపియన్‌షిప్ సాధించారన్నారు. చీరాల సెయింట్ ఆన్స్ నిర్వహించిన వెయిట్ లిఫ్టింగ్ పోటీల్లో విద్యార్థులు ఎనిమిది పతాకాలు సాధించి ఓవరాల్ చాంపియన్ షిప్ సాధించారని కరుణ కుమార్ తెలిపారు. ఫిజికల్ డైరెక్టర్‌లు ఎం.శివశంకర్, వెంకటేష్, పూజితలను యాజమాన్యం, ప్రిన్సిపాల్ కరుణకుమార్, వైస్ ప్రిన్సిపాల్ పి.కోదండ రామారావు, ఎం.ఆర్ సిహెచ్ శాస్త్రి, యాజమాన్య సలహాదారు పి.రవీంద్ర బాబు అభినందించారు.

బ్రాయిలర్ ధరలు



అమరావతి	(రూ.లలో)
బ్రాయిలర్ బర్డ్	115, 124, 135
చికెన్ విత్ స్కిన్	216
చికెన్ స్కిన్‌లెస్	226

నెక్ కోడిగుడ్ల ధర (100)
విజయవాడ జోన్ రైతు ధర రూ.540

కోడూరులో ఉపాధి పనుల సామాజిక తనిఖీ

కోడూరు : ఉపాధి పనులపై సామాజిక తనిఖీ ప్రజా వేదిక ఎన్ఆర్ఈజీఎస్ కార్యాలయం వద ఎంపీపీ కొండవీటి వెంకట కుమారి అధ్యక్షతన గురువారం నిర్వహించారు. డ్వామా పీడీ శివప్రసాద్ యాదవ్ పాల్గొన్నారు. 2023-24 ఆర్థిక సంవత్సరంలో రూ.10,10,36,000 విలువ గల 1865 ఉపాధి పనులను చేసినట్లు తెలిపారు. సామాజిక తనిఖీలలో రూ.6,80,000 పనులను మరోసారి పరిశీలించి ధృవీకరించాలని ఎంపీడీవో సుధా ప్రవీణ్ ఆదేశించారు. ఫీల్డ్ అసిస్టెంట్ వద్ద రూ.51,700 రికవరీ చేసి, రూ.2 వేలు జరిమానా విధిస్తున్నట్లు తెలిపారు. జడ్పీటీసీ యాదవరెడ్డి వెంకట సత్యనారాయణ, సామాజిక తనిఖీ అధికారులు శ్రీనివాసరావు, సురేష్, ఎస్ఆర్పీ సత్యనారాయణ, ఏపీవో రవికుమార్, ఫీల్డ్ అసిస్టెంట్లు, ఉపాధి హామీ సిబ్బంది, కూలీలు పాల్గొన్నారు.



భక్తులకు అభిభాషణ చేస్తున్న విజయానంద తీర్థ స్వామీజీ

భగవద్గీత పారాయణతో ఎన్నో లాభాలు

మచిలీపట్నం టౌన్, నవంబరు 14 (ఆంధ్రజ్యోతి) : కార్తీక మాసంలో భగవద్గీత పారాయణ చేయడం వల్ల ఎన్నో సమస్యలకు పరిష్కార మార్గాలు దొరుకుతాయని మైసూరు దత్తపీఠం ఉత్తరాధిపతి విజయానంద తీర్థ స్వామిజీ అన్నారు. బుట్టాయిపేట దత్తాశ్రమంలో గురువారం స్వామిజీ శ్రీచక్రార్చన చేశారు. దత్తార్చనలు నిర్వహించారు. భక్తులనుద్దేశించి అభిభాషణ చేశారు. సనాతనమైన హిందూ ధర్మంలో ఎన్నో జీవన రహస్యాలు దాగి ఉన్నాయన్నారు. గోపూజతో ముక్తి మార్గం ఏర్పడు తుందన్నారు. పెద్ద సంఖ్యలో భక్తులు హాజరయ్యారు.



కొమ్మారెడ్డిలో వైభవంగా బాలోత్సవ్

బంటుమిల్లి, నవంబరు 14 (ఆంధ్రజ్యోతి) : క్రమశిక్షణతో విద్యను అభ్యసిస్తూ మన ఊరు, మన చెట్టు, మన సంపద నినాదాన్ని అందరూ అలవరుచుకోవాలని అటవీ శాఖ ప్రిన్సిపల్ కన్జర్వేటర్ చిరంజీవి చౌదరి అన్నారు. బాలల దినోత్సవం సందర్భంగా కొమ్మారెడ్డి టాలెంట్ హైస్కూల్లో బాలోత్సవ్, అవార్డ్స్ డే ఘనంగా జరిగింది. టెన్త్‌లో ప్రతిభ చూపి నాగలక్ష్మీ, శ్రీవిద్యలకు రూ. 10,116, జైశ్రీ కృష్ణతేజస్, వి.శ్రీలక్ష్మీలకు రూ.5,116 చొప్పున, సబ్జెక్టుల వారీగా 100/100 సాధించిన విద్యార్థులకు ప్రోత్సాహక బహుమతులు అందజేశారు. డిప్యూటీ విద్యాశాఖాధికారి బీఎస్సీ శేఖర్ సింగ్, ఎంఈవో బాలత్రిపుర, జిల్లా అటవీశాఖాధికారి సునీత, ఆంధ్రా నర్సరీ పార్మర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు డి. వీరాంజనేయులు, సిదార్థా కళాశాల అసిస్టెంట్ ప్రొఫెసర్ వై.పావని, స్కూల్ డైరెక్టర్ కొమ్మారెడ్డి కిషోర్, కరస్పాండెంట్ కె.ఎస్.వి.జి శోభ, హెచ్ఎం శ్రీనివాసరావు, విద్యార్థులు పాల్గొన్నారు.



జిల్లా కేంద్ర గ్రంథాలయంలో మాట్లాడుతున్న డీఆర్వో చంద్రశేఖర్



పెడనలో మాట్లాడుతున్న గ్రంథాలయ అభివృద్ధి కమిటీ చైర్మన్ మల్లిఖార్జునప్రసాద్



రావివారిపాలెంలో జెండా ఎగురవేసి వారోత్సవాలు ప్రారంభిస్తున్న సర్పంచ్

గ్రంథపఠనంపై ఆసక్తి పెంపొందించాలి

• గ్రంథాలయ వారోత్సవాల ప్రారంభంలో డీఆర్వో చంద్రశేఖర్

మచిలీపట్నం టౌన్, నవంబరు 14 (ఆంధ్రజ్యోతి) : గ్రంథపఠనంపై విద్యార్థులకు ఆసక్తిని పెంపొందించేలా వినూత్న కార్యక్రమాలు చేపట్టాలని డీఆర్వో కె. చంద్రశేఖర్ అన్నారు. జిల్లా కేంద్ర గ్రంథాలయంలో గురువారం గ్రంథాలయ వారోత్సవాలను జ్యోతి ప్రకాశనం చేసి ఆయన ప్రారంభించారు. అయ్యంకి వెంకటరమణయ్య, పండిట్ నెహ్రూ చిత్రపటాలకు పూలమాలలు వేసి అంజలి ఘటించారు. జిల్లా కేంద్ర గ్రంథాలయంలో చేపడుతున్న కార్యక్రమాల పట్ల డీఆర్వో సంతృప్తి వ్యక్తం చేశారు. జిల్లా గ్రంథాలయ కార్యదర్శి కె. రవికుమార్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ మరకాని సమతాకీర్తి, ఉప గ్రంథాలయాధికారి నగేష్, భారతీయ సాహిత్య పరిషత్ అధ్యక్షుడు కారుమూరి రాజేంద్రప్రసాద్ తదితరులు పాల్గొన్నారు. విచిత్ర వేషధారణ పోటీల్లో విజేతలను డీఆర్వో అభినందించారు. ఈడేపల్లి శాఖా గ్రంథాలయంలో జరిగిన కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ అధ్యక్షుడు గొర్రెపాటి గోపీచంద్ అతిథిగా పాల్గొన్నారు. చిలకలపూడి సీఐ నబి, పి.వి.ఫణికుమార్, ఉస్మాన్‌బాషా, బి. మల్లిఖార్జున్, వీరభద్రరావు, అల్లాడ శ్యామల, మాజేటి లక్ష్మీకాంతం, బడుగు ఉమాదేవి, మౌనిక, లైబ్రేరియన్ కోన వెంకటేశ్వరమ్మ తదితరులు పాల్గొన్నారు. **పెడన :** పెడన శాఖా గ్రంథాలయంలోజాతీయ గ్రంథాలయ వారోత్సవాలను పెడన శాఖా గ్రంథాలయం అభివృద్ధి కమిటీ చైర్మన్ బళ్ళ మల్లిఖార్జునప్రసాద్ ప్రారంభించారు. అప్సా నేత అనుమకొండ గౌరీప్రసాద్, టీడీపీ నాయకులు యక్కల శ్యామలయ్య, వహబ్‌ఖాన్, గుజరాల్, పరసా జితేంద్ర, సేనాపతి అజయ్, గ్రంథాలయ అభివృద్ధి కమిటీ సభ్యులు వేముల రమేష్, కట్టా గణేష్, బొడ్డు అభిలాష్ తదితరులు పాల్గొన్నారు. **గూడూరు :** ఎంపీపీ సంగా మధుసూధనరావు గ్రంథాలయ విశిష్టతను వివరించారు. గూడూరు సర్పంచ్ లింగం సులోచనారాణి, విజయకుమార్, గ్రంథాలయ నిర్వాహకుడు వై. శ్రీనివాసరావు, గోపీ నాగబాబు, బిడిఎస్ సిబ్బంది, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు. **ఘంటసాల :** గ్రంథాలయాలు విజ్ఞాన భాండాగారాలని వక్తలు పేర్కొన్నారు. శ్రీకాకుళం, ఘంటసాల, కొడాలి గ్రామాల్లోని శాఖా గ్రంథాలయాల్లో జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు ఘనంగా ప్రారంభమయ్యాయి. ఘంటసాల, కొడాలి గ్రంథాలయాల వల్ల సర్పంచ్‌లు బాణావత్ వెంకటేశ్వరమ్మ, చలపాటి రాణి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ఘంటసాల ఎంపీపీ పాఠశాల హెచ్ఎం జె.శ్రీనివాసరావు, కొడాలి జడ్పీ హైస్కూల్ హెచ్ఎం జె.మురళీకృష్ణ, పలువురు పాఠకులు, విద్యార్థులు పాల్గొనగా, గ్రంథాలయాధికారులు ఎం.సుబ్బారావు, దారా సుజాత, ఎం.శరత్ కుమార్ ఏర్పాట్లు పర్యవేక్షించారు. **మోపిదేవి :** పెదకళ్లేపల్లి, రావివారిపాలెం గ్రంథాలయాల్లో గురువారం ప్రారంభమయ్యాయి. ఆయా గ్రామాల సర్పంచ్‌లు అరజా సంధ్యారాణి, నందిగం మేరీ రాణిలు జాతీయ జెండాలను ఆవిష్కరించి వారోత్సవాలను ప్రారంభించారు. గ్రంథాలయ శాఖాధికారులు సుధీర్‌బాబు, సోమలత, గ్రంథాలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు. **అవనిగడ్డ :** అవనిగడ్డ గ్రేడ్-1 గ్రంథాలయంలో 57వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు ఘనంగా నిర్వహించారు. సర్పంచ్ గొరుముచ్చు ఉమా, ఎంపీపీ తుంగల సుమతిదేవిలు గ్రంథాలయం వద్ద జాతీయ జెండాను ఎగురవేసి వారోత్సవాలను ప్రారంభించారు. గ్రంథాలయాధికారి జె.ప్రభుదాస్, విజ్ఞాన్ విహార్ స్కూల్ ప్రిన్సిపాల్ కె.నాగ సూర్యతేజ, కె.చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు. **నాగాయలంక :** స్థానిక బ్రాంచి గ్రంథాలయంలో జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు ప్రారంభమయ్యాయి. పండింట్ జవహర్ లాల్ నెహ్రూ చిత్రపటానికి గ్రంథాలయాధికారి దారా రామకృష్ణ పూలమాల వేసి నివాళులర్పించారు. నేటి బాలలే రేపటి పౌరులని ఆయన అన్నారు. పాఠకులు పాల్గొన్నారు. **చల్లపల్లి :** చల్లపల్లి శాఖ గ్రంథాలయంలో గ్రంథాలయ వారోత్సవాల సందర్భంగా జెండాను సర్పంచ్ పైడిపాముల కృష్ణకుమారి ఆవిష్కరించారు. విద్యార్థులకు ఆటల పోటీలు నిర్వహించారు. గ్రంథాలయాధికారి కె.గణేష్ కుమార్ పర్యవేక్షించారు.



పెడన విశ్వభారతి హైస్కూల్‌లో బహుమతులందుకున్న బాలలు



అర్తమూరులో జాతి నేతల వేషధారణలో బాలబాలికలు



స్వతంత్రపురం పాఠశాలలో విద్యార్థులు, తల్లిదండ్రులను సత్కరిస్తున్న వెంకట్రామ్

ఉత్సాహంగా బాలల దినోత్సవం

మచిలీపట్నం టౌన్, నవంబరు 14 (ఆంధ్రజ్యోతి) : భారత తొలి ప్రధాని పండిట్ నెహ్రూ సేవలు మరచి పోలేనివని మచిలీపట్నం అసెంబ్లీ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ కో ఆర్డినేటర్ అబ్దుల్ మతీన్ అన్నారు. భారతదేశ తొలి ప్రధాని పండిట్ నెహ్రూ జయంతి సందర్భంగా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో నెహ్రూ చిత్రపటానికి అబ్దుల్ మతీన్, పీసీసీ సభ్యులు కోకా ఫణిభూషణ్, ఎస్.కుమారి, కొడమంచిలి చంద్రశేఖర్, చిలుకోటి ప్రసాద్, సుబ్బారావు, ఎస్. శామ్యూల్ తదితరులు పాల్గొన్నారు. మునిసిపల్, ప్రభుత్వ పాఠశాలల్లో బాలల దినోత్సవం సందర్భంగా విచిత్ర వేషధారణ పోటీలు నిర్వహించారు. స్టార్ పాఠశాలలో నిర్వహించిన కార్యక్రమంలో డీవైఈవో శేఖర్ సింగ్ పాల్గొని ప్రసంగించారు. వైస్‌మెన్ క్లబ్ ఆధ్వర్యంలో నిర్వహించిన బాలల దినోత్సవంలో పీర్‌బాబా విద్యార్థులకు బహుమతులు అందజేశారు. **పెడన :** విశ్వభారతి హైస్కూల్‌లో బాలల దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఎంఈవో వైవి. హరనాథ్, ప్రిన్సిపాల్ అనుమకొండ గౌరీప్రసాద్ తదితరులు జిల్లా వెయిట్ లిఫ్టింగ్ అసోసియేషన్ అధ్యక్షుడు పుచ్చల సుబ్రహ్మణ్యంను సత్కరించారు. పోటీలలో విజేతలకు బహుమతులు అందజేశారు. సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. మానవత స్వచ్ఛంద సేవా సంస్థ అధ్యక్షుడు మట్టా రాధాకృష్ణ మూర్తి తదితరులు పాల్గొన్నారు. **పెడన రూరల్ :** మండల పరిషత్ కార్యాలయంలో భారత తొలి ప్రధాని జవహర్‌లాల్ నెహ్రూ జయంతి వేడుకలు నిర్వహించారు. ఇన్‌చార్జి ఎంపీడీవో జయరామ తదితరులు నెహ్రూ చిత్రపటానికి పూలమావేసి నివాళులర్పించారు. విజయకుమారి, కేశవరావు, రమేష్ పాల్గొన్నారు. ఉరివి, నందిగామ,చెన్నూరు, కాకర్లమూడిపాలెం, గౌడపాలెం, నందమూరు, జింజేరు అంగన్‌వాడీ కేంద్రాలలో బాలల దినోత్సవం నిర్వహించారు. చిన్నారులు జాతీయ నాయకుల వేషధారణతో అలరించారు. **బంటుమిల్లి :** బాలల దినోత్సవ కార్యక్రమాన్ని పురస్కరించుకుని అర్తమూరులో ఆటల పోటీలు, సాంస్కృతిక కార్యక్రమాలు జరిగాయి. పెందుర్రు జిల్లా పరిషత్ హైస్కూల్లో జీవిత బీమా సంస్థ మచిలీపట్నం బ్రాంచ్-2 మేనేజర్ కృష్ణకుమారి, అసిస్టెంట్ బ్రాంచ్ మేనేజర్ సాయి కిరణ్ ఆధ్వర్యంలో వ్యాసరచన పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులందజేశారు. బహుమతి ప్రదానోత్సవం జరిగింది. పాఠశాల ప్రధానోపాధ్యాయులు సుబ్రమణేశ్వరరావు, చీఫ్ అడ్వైజర్ యూపీఆర్ విఠల్, ఏజెంట్లు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు. **కోడూరు :** స్వతంత్రపురం చామర్తి ప్రకాశ రాయ జిల్లా పరిషత్ హైస్కూలులో జాతీయ బాలల దినోత్సవ వేడుకలు హెచ్ఎం ఆల వెంకటరమణ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఎమ్మెల్యే తనయుడు మండలి వెంకట్రామ్ ముఖ్యఅతిథిగా విచ్చేసి సందేశమిచ్చారు ఎంఈవోలు టి.వి.ఎం.రామదాసు, విశ్వనాథపల్లి శ్రీనివాసరావు, మండల టీడీపీ అధ్యక్షులు బండే శ్రీనివాసరావు, జనసేన మండల అధ్యక్షులు మర్రె గంగయ్య, జనసేన పార్టీ జిల్లా కార్యదర్శి కొండవీటి సునీత, ఎంపిటిసి తిమ్మన నాంచారయ్య, నాయకులు, వేములపల్లి శ్రీకృష్ణ, ముద్దినేని చంద్రరావు, బొడ్డు వెంకన్న, కాగిత రామారావు, గోగినేని సోమశేఖర్, పూషడపు భాను, స్కూల్ కమిటీ చైర్మన్ గజేంద్రరావు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు. **చల్లపల్లి :** బాలల దినోత్సవాన్ని పురస్కరించుకుని కృష్ణ ప్రియ ఫెర్టిలైజర్స్ పురిటిగడ్డ యజమాని పాలడుగు రత్నబాబు సహకారంతో స్పిక్ గ్రీన్ స్టార్ ఫెర్టిలైజర్స్ లిమిటెడ్ సౌజన్యంతో వక్కలగడ్డ ఎలిమెంటరీ పాఠశాల విద్యార్థులకు పంపిణీ చేశారు. గ్రామ సర్పంచ్ వల్లూరు ఉమా, పీఏసీఎస్ మాజీ అధ్యక్షులు హనుమానుల సురేంద్ర నాథ్ బెనర్జీ, పాలడుగు రత్నబాబు, మల్లుపెద్ది లెనిన్, పేరెంట్స్ కమిటీ చైర్మన్ అనగాని సునీత, స్పిక్ మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్ ఎం.డి.జమాల్, ప్రధానోపాధ్యాయులు నాగమల్లేశ్వరరావు, విద్యార్థులు పాల్గొన్నారు. **అవనిగడ్డ రూరల్ :** అశ్వారావుపాలెంలో బాలల దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. ఆటల పోటీలు, మ్యూజికల్ చైర్ పోటీలు నిర్వహించి ప్రధానోపాధ్యాయుడు విజేతలకు బహుమతులు అందజేశారు. **అవనిగడ్డ :** గ్రామీణ యువజన వికాస సమితి అధ్యక్షులు మండలి వెంకట్రామ్ నెహ్రూ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కూటమి నేతలు కొల్లూరి వెంకటేశ్వరరావు, మత్తి శ్రీనివాసరావు, కూనపరెడ్డి చంద్రశేఖర్, పంద్రాజు లంకమ్మ ప్రసాద్, రాజనాల వీరబాబు, మండలి రామ్మోహనరావు, దాసినేని శ్రీనివాసరావు, కొల్లూరి వాసు, మొగల్ మురాద్ బేగ్, బచ్చు శ్రీహరి, గరికపాటి రవిబాబు తదితరులు పాల్గొన్నారు.



ధ్యాన శివుడి విగ్రహ ప్రతిష్ఠ

చల్లపల్లి, నవంబరు 14 (ఆంధ్రజ్యోతి) : లక్ష్మీపురంలోని దుర్గా పార్వతీ సమేత సోమేశ్వరస్వామి ఆలయం వద్ద ధ్యాన శివుడి విగ్రహాన్ని గ్రామ ప్రముఖుడు నూకల లక్ష్మయ్య నాయుడు - పాండురంగ నాయకమ్మ దంపతులు ప్రతిష్ఠించారు. రుద్రహోమం, పూర్ణాహుతి నిర్వహించారు. భక్తులు పెద్ద ఎత్తున ధ్యాన శివుని ప్రతిష్ఠా మహోత్సవంలో పాల్గొన్నారు.

సింహాద్రి వ్యాఖ్యలకు గోవర్ధన్ ఖండన

అవనిగడ్డ, నవంబరు 14 (ఆంధ్రజ్యోతి) : ఎన్డీఏ పాలనపై మాజీ ఎమ్మెల్యే సింహాద్రి రమేష్‌బాబు చేసిన వ్యాఖ్యలను ఎన్ఆర్ఐ టీడీపీ నేత బొబ్బా గోవర్ధన్ తీవ్రంగా గోవర్ధన్ ఖండించారు. చంద్రబాబు పాలనపై మాట్లాడే అర్హత వైసీపీ నేతలకు లేదన్నారు. ఐదేళ్లలో జగన్మోహన్‌రెడ్డి చేసిన అరాచక పాలనతో ప్రజలు విసిగి 11 సీట్లకు పరిమితం చేశారన్నారు. నియోజకవర్గ టీడీపీ పరిశీలకులు కనపర్తి శ్రీనివాసరావుపై మాజీ ఎమ్మెల్యే చేసిన వ్యాఖ్యలపై బొబ్బా గోవర్ధన్ అభ్యంతరం వ్యక్తం చేశారు.

పంచాయతీల తీర్మానాలకు విలువ లేదు : సర్పంచ్ ముప్పనేని

ఘంటసాల, నవంబరు 14 (ఆంధ్రజ్యోతి) : గ్రామపంచాయతీల తీర్మానాలకు విలువ లేకుండా పోయిందని శ్రీకాకుళం సర్పంచ్ ముప్పనేని రవి ప్రసాద్ అన్నారు. మండల పరిషత్‌లో పంచాయతీ అభివృద్ధి ప్రణాళికలపై గురువారం శిక్షణ జరిగింది. ఎంపీడీవో డి.సుబ్బారావుపంచాయతీల విధులు - నిధులు, అంశాలను వివరించారు. రవి ప్రసాద్ మాట్లాడుతూ, శ్రీకాకుళంలో బల్క్ మిల్క్ సెంటర్‌కు తీర్మానం చేసి స్థలం చూపించినా నేటి వరకు నిర్మాణం జరగలేదన్నారు. నిర్మాణం చేయకుండా బిల్లులు చెల్లించినట్లు తీర్మానం అడగటం ఏమిటని ప్రశ్నించారు. ఎంపీడీవో సమాధానం ఇవ్వలేదు.

ప్రజా సమస్యలు పరిష్కరించాలని సీపీఎం ధర్నా



చల్లపల్లిలో ధర్నా నిర్వహిస్తున్న సీపీఎం నాయకులు

చల్లపల్లి : ప్రజా సమస్యల పరిష్కారం కోరుతూ సీపీఎం ఆధ్వర్యంలో తహసీల్దార్ కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించారు. పార్టీ మండల కార్యదర్శి యద్దనపూడి మధు, మండల కమిటీ సభ్యులు మహమ్మద్ కరీముల్లా, లంకపల్లి సత్యనారాయణ, బండారు కోటేశ్వరరావు, బళ్లా వెంకటేశ్వరరావు, కుంపటి బాబురావు, పార్టీ సభ్యులు దేవు నాగేశ్వరరావు, నంద్యాల ప్రభు, కలపాల దానయ్య, గోళ్ల సాంబశివరావు తదితరులు పాల్గొన్నారు. సమస్యలతో కూడిన వినతిపత్రాన్ని డిప్యూటీ తహసీల్దార్ శ్రీలతకు అందజేశారు. **మోపిదేవి :** రోజురోజుకు ఆకాశాన్ని అంటుతున్న నిత్యావసర సరుకులు, కూరగాయల ధరలు తగ్గించేలా చర్యలు తీసుకోవాలంటూ సీపీఎం ఆధ్వర్యంలో తహసీల్దార్ కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించారు. సీపీఎం జిల్లా కార్యవర్గ సభ్యులు ఎం.పోలి నాయుడు ఆధ్వర్యంలో వినతిపత్రాన్ని తహసీల్దార్ శ్రీ విద్యకు అందజేశారు. సీపీఎం మండల కార్యదర్శి బండి ఆదిశేషు, సీఐటీయూ కార్యదర్శి సిహెచ్.రాజశేఖర్, కొమ్ము జయరావు, సురేష్ బాబు తదితరులు పాల్గొన్నారు. **ఘంటసాల :** ప్రజా సమస్యల పరిష్కారం కోరుతూ ఘం టసాల డిప్యూటీ తహసీల్దార్ కనకదుర్గకు సీపీఎం నాయకులు వినతిపత్రం అందజేశారు. పార్టీ సీనియర్ నాయకులు వాకా రామచంద్రరావు సీపీఎం మండల కార్యదర్శి మేడంకి వెంకటేశ్వరరావు పాల్గొన్నారు.

పేకాటరాయుళ్ల అరెస్టు

పెడన, నవంబరు 14 (ఆంధ్రజ్యోతి) : నెరికేపాలెంలో పేకాట శిబిరంపై పోలీసులు దాడి చేసి ఏడుగురు పేకాటరాయుళ్లను అరెస్టు చేసి రూ. 68,700 నగదు, రెండు కార్లు, రెండు ద్విచక్ర వాహనాలు, ఆరు సెల్‌ఫోన్లు స్వాధీనం చేసుకున్నారు. ఈ దాడిలో సీఐ నాగేంద్రప్రసాద్, ఎస్సై 2 రాజేంద్ర ప్రసాద్ పాల్గొన్నారు.

ఆరోగ్యంపై అవగాహన ర్యాలీ

మచిలీపట్నం టౌన్, నవంబరు 14 (ఆంధ్రజ్యోతి) : వ్యాధులపై సర్వే నిర్వహించాలని చిన్నాపురం పీహెచ్‌సీ డాక్టర్ పి. పావని, డా. లాస్య హరిత సూచించారు.

పీహెచ్‌సీ ఆధ్వర్యంలో ఆరోగ్యంపై ర్యాలీలో వైద్య సిబ్బంది భారతి, హెల్త్ సూపర్‌వైజర్ సింహాద్రి రాంబాబు, పరమేశ్వరరావులతో పాటు ఏఎన్ఎంలు, హెల్త్ అసిస్టెంట్లు పాల్గొన్నారు.

పెడన రూరల్ : ఆరోగ్యం పట్ల ప్రతి ఒక్కరూ అవగాహనతో ఉండాలని డాక్టర్ ఫర్వీజ్ హైదర్ అన్నారు. మణి, రూపావాణి, మణమ్మ, సుధాకర్, సువర్ణకుమారి, నాగమణి ఆషా వర్కర్లు పాల్గొన్నారు.

సామూహిక సత్యవ్రతాలు

కోడూరు : కోడూర షిర్డి సాయి మందిరం నందు కార్తీక మాసం సందర్భంగా గురువారం సామూహిక సత్యనారాయణ స్వామి వారి వ్రతాలు నిర్వహించారు. సాయి నామ సంకీర్తన కార్యక్రమాన్ని నిర్వహించారు. రెండు వేల మందికి అన్నసమారాధన జరిపారు. ఆలయం వద్ద ఏర్పాట్లను ఆలయ చైర్మన్ రేపల్లె వెంకట నారాయణ పర్యవేక్షించారు.

పాపారావుకు సత్కారం

నాగాయలంక, నవంబరు 14 (ఆంధ్రజ్యోతి) : ఆంధ్రప్రదేశ్ అగ్నికుల క్షత్రియ వెల్ఫేర్ అండ్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ చైర్మన్‌గా నియమితులైన చిలకలపూడి పాపారావును విజయవాడలోని స్వగృహంలో కూటమి నేతలు గురువారం కలిశారు. మాజీ సర్పంచ్ కొక్కిలిగడ్డ కృష్ణారావు, కొక్కిలిగడ్డ అమలరాజు, లంకా పరమేశ్వరరావు, చెన్ను శ్రీనివాసరావు తదితరులు పాపారావును ఘనంగా సత్కరించి అభినందనలు తెలిపారు.